




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 30 | గురువారం 20 ఫిబ్రవరి 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 30 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 20 THURSDAY FEBRUARY 2025 PAGES : 8 Rs :2-00


## మిర్చి రైతుల కోసం కేంద్రమంత్రికి చంద్రబాబు లేఖ



అమరావతి : ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవా లంటూ సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర వ్యవ సాయ శాఖమంత్రి శివరాజ్ సింగ్ కు లేఖ రాశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రైతులను ఆదుకోవాలని కోరారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతుల నుంచి వెంటనే మిర్చి పంటను కొనుగోలు చేయాలని అన్నారు. ఈ నెల 14న ఢిల్లీలో మిర్చి రైతుల పరిస్థితి, ధరల పతనంపై జరిగిన సమావేశం వివరాలను చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను కూడా సమర్పించినట్లు సీఎం గుర్తు చేశారు. గత పదేళ్లలో మిర్చి ఉత్పత్తి, ధరల వివరాలను కూడా లేఖలో తెలిపారు. ఈ మధ్య మిర్చి ధరలు బాగా పడిపోయాయని చంద్రబాబు పేర్కొన్నారు. సాధారణ మిర్చి క్వింటాల్ కు రూ. 11 వేలు, ప్రత్యేక వెరైటీ మిర్చి క్వింటాలు రూ. 13 వేలకు పడిపోయిందన్నారు. ఆ ధర గతంలో రూ. 20 వేలుగా ఉండేదన్నారు. విదేశాలకు మిర్చి ఎగుమతి తగ్గిపోవడం కూడా ఈ పరిస్థితికి ఒక కారణమని అన్నారు. మిర్చి ధరలు బాగా తగ్గిపోవడంతో రైతులకు ఆర్థిక కష్టాలు తప్పడం లేదన్నారు. రైతులు అమ్ముకునే ధరకు, సాగు వ్యయానికి మధ్య పొంతన ఉండటం లేదన్నారు. 50 శాతం నిష్పత్తిలో కాకుండా 100 శాతం నష్టాన్ని కేంద్రం భరించాలని విజ్ఞప్తి చేశారు. మార్కెట్ జోక్యం ద్వారా తగ్గిన ధరను భర్తీ చేసేలా చూడాలని కోరారు.

### ఇకపై నియోజకవర్గ పర్యటనల్లో ..

## ముందుగా కార్యకర్తలతో సమావేశం: నారా లోకేశ్ నిర్ణయం

తిరుపతి : తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలతో అతిపెద్ద కుటుంబంగా మారిన సందర్భంలో కార్యకర్తే అధినేత అని స్పష్టం చేసిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్... తాను అన్న మాటలను ఆచరణలో పెట్టారు. కార్యకర్తే అధినేత అన్న మాటను శిరసావహిస్తూ... తన తిరుపతి నియోజకవర్గ పర్యటనలో ముందుగా పార్టీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇకపై ఏ నియోజకవర్గ పర్యటనకు వెళ్లినా మొదట కార్యకర్తలతో భేటీ కావాలని మంత్రి నారా లోకేశ్ నిర్ణయించుకున్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ, పార్టీ సభ్యత్వం, ఓటర్ వెరిఫికేషన్, మన టీడీపీ యాప్ లో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలు, నాయకులతో ఎక్కువ సమయం కేటాయిం చనున్నారు. అందులో భాగంగానే నేడు తిరుపతిలో పర్యటిస్తున్న మంత్రి నారా లోకేశ్... ముందుగా టీడీపీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లతో పాటు బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ, మన టీడీపీ యాప్, సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను పరిష్కరించి అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు.

**పనిచేసే వారిని ప్రోత్సహిస్తా**



పార్టీని బలోపేతం చేసేందుకు నేను సగం రోజు మీతో గడుపుతున్నాను. పార్టీ, ప్రభుత్వం రెండూ అనుసంధానమై ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. పార్టీలో నూతనంగా క్లస్టర్, యూనిట్, బూత్ విధానాన్ని తీసుకురావడం జరిగింది. గతంలో నేను పాదయాత్ర చేసినప్పుడు.. అన్నా నేను కష్టపడ్డాను.. నన్ను గుర్తించడం లేదని చాలా మంది నాతో చెప్పారు. సీనియర్లు, జూనియర్లను సమానంగా గౌరవిస్తా, పనిచేసే వారిని ప్రోత్సహిస్తా. పార్టీ లేకపోతే మనం ఎవరూ లేము అని గుర్తుంచుకోవాలి. ఇవాళ మనకు సమాజంలో గౌరవం లభిస్తోందంటే అందుకు కారణ తెలుగు దేశం పార్టీనే.

**కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలి**

ఎన్నికల్లో గెలిచాం, తిరుగులేదనే ధోరణి సరికాదు. నిత్యం ప్రజల్లో ఉండాలి. మంగళగిరిలో నేను 91వేల మెజార్టీతో గెలిచా. నాకు ఎంత పని ఒత్తిడి ఉన్నా మంగళగిరి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నా. బాధ్యత పెరిగింది. కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలి. అలకలు మానుకుని నాయకులు సమిష్టిగా పనిచేయాలి. గత ఐదేళ్లలో మనం అనేక కష్టాలు ఎదుర్కొన్నాం. అక్రమ కేసులు పెట్టారు, లాఠీఛార్జి చేశారు. అవన్నీ మర్చిపోకూడదు.

**వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి**

పార్టీ ఏ కార్యక్రమం పిలుపునిచ్చినా కలిసికట్టుగా పనిచేయాలి. ప్రజల్లోకి తీసుకెళ్లాలి. గ్రూప్ రాజకీయాలకు దూరంగా ఉండాలి. వైసీపీ నేతలు రెడ్ బుక్ గురించి మాట్లాడుతున్నారు. వైసీపీ నాయకులు ప్రజలను, మనల్ని ఇబ్బంది పెట్టారు. తప్పుచేసిన వారిని పద్ధతి ప్రకారం చట్టపరిధిలో శిక్షిస్తాం. వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

**కార్పొరేటర్ల తో సమావేశమైన నారా లోకేశ్**

కార్యకర్తలతో సమావేశం అనంతరం మంత్రి నారా లోకేశ్ తిరుపతి నగర కార్పొరేటర్లతో సమావేశం అయ్యారు. వార్డుల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.

## ఢిల్లీ నూతన సీఎంగా రేఖా గుప్తా...

న్యూఢిల్లీ : ఢిల్లీ కొత్త సీఎం ఎవరన్న ఉత్కంఠకు బీజేపీ హైకమాండ్ తెరదించింది. ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా పేరును ఖరారు చేశారు. రేఖా గుప్తా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్ బాగ్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. రేఖా గుప్తా గతంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. ఆమె ప్రఖ్యాత ఢిల్లీ యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేశారు. కాగా, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేశ్ వర్మ సీఎం రేసులో ముందున్నారంటూ వార్తలు వినిపించాయి. అయితే, అనూహ్య రీతిలో బీజేపీ అధిష్ఠానం రేఖా గుప్తాను సీఎంగా ఎంపిక చేసింది. ఈ సాయంత్రం ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇక, కేజ్రీవాల్ ను మట్టికరిపించడంద్వారా పెను సంచలనం సృష్టించిన పర్వేశ్ వర్మను డిప్యూటీ సీఎం పదవి వరించింది. స్పీకర్ గా విజయేంద్ర గుప్తాను ఎంపిక చేశారు. సీఎంతో పాటు ఆరుగురు క్యాబినెట్ మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేసే అవకాశాలున్నాయి. 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. దాంతో రేపటి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. రేపు మధ్యాహ్నం 12.35 గంటలకు ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందని తెలుస్తోంది.

## జగన్ పై ఆ కేసు పెట్టి జైలుకు పంపండి: ఏపీ మంత్రి డిమాండ్



అమరావతి: ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేడు గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లి రైతులను కలిసి వారిని పరామర్శించడంతో పాటు ఆయన ప్రభుత్వాన్ని టార్గెట్ చేసి చేసిన వ్యాఖ్యలతో ఏపీ మంత్రులు విరుచుకుపడుతున్నారు. తాజాగా మంత్రి బాల వీరాంజనేయ స్వామి గుంటూరులో ఎన్నికల కోడ్ అమలులో ఉండగా జగన్ మిర్చి యార్డుకు వెళ్లి న్యూసెన్స్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు విషయంలో జగన్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మంత్రి బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. వైసీపీకి చెందిన దళిత నాయకులు జైలులో ఉంటే జగన్ వెళ్లలేదని ఆయన గుర్తు చేశారు. ఇక గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లి రైతులపై ప్రేమ ఉన్నట్టు జగన్ మాట్లాడుతున్నాడని, గత ప్రభుత్వ హయాంలో రైతులను అడుగడుగున మోసం చేశారన్నారు.రైతు భరోసా నిధులు ఇవ్వకుండా గత ప్రభుత్వంలో రైతులను జగన్ ఇబ్బంది పెట్టాడని, అటువంటి జగన్ కు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మరని, అన్ని విధాల జగన్ తిరస్కరణకు గురయ్యారు కాబట్టే ప్రజలు 11సీట్లు ఇచ్చి అధికారం నుంచి దూరం చేశారని తెలిపారు. పోలీసులను బట్టలూడదీసి కొడతామని జగన్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని మంత్రి బాల వీరాంజనేయ స్వామి మండిపడ్డారు.సప్త సముద్రాలు దాటి వచ్చి అయినా అన్యాయం చేసిన వారిని బట్టలూడదీసి నిలబెడతామని జగన్ చేసిన వ్యాఖ్యల పైన మండిపడ్డారు. సప్త సముద్రాలు జగన్ దాటాలంటే కోర్టు అనుమతి తీసుకోవాలని, ఆయనకు ఆ శక్తి లేదని జగన్ పని అయిపోయిందని మంత్రి పేర్కొన్నారు. జగన్ కు మళ్ళీ అధికారం అందని ద్రాక్ష అంటూ మంత్రి బాల వీరాంజనేయ స్వామి షాకింగ్ కామెంట్స్ చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన జగన్ ను ఆయన అనుచరులను కేసు పెట్టి జైలుకు పంపాలని మంత్రి బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.

## వల్లభనేని వంశీ కస్టడీ పిటిషన్ పై విచారణ వాయిదా



గన్నవరం: టీడీపీ ఆఫీసుపై దాడి కేసుకు సంబంధిం చిన కిడ్నాప్ వ్యవహారంలో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టయిన సంగతి తెలిసిందే. టీడీపీ ఆఫీసులో పనిచేసే సత్యవర్ధన్ అనే దళిత యువకుడ్ని కిడ్నాప్ చేసినట్టు వంశీ ఆరోప ణలు ఎదుర్కొం టున్నారు. వంశీ ప్రస్తుతం విజయ వాడ డిస్ట్రిక్ట్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. కాగా, వంశీని కస్టడీకి అప్పగించాలంటూ పోలీసులు విజయవాడ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం... తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. వంశీ, మరో ఇద్దరిని 10 రోజుల కస్టడీకి అప్పగించాలంటూ పోలీసులు తమ పిటిషన్ లో కోరారు. నిందితుల నుంచి మరిన్ని వివరాలు రాబట్టాల్సి ఉందని తెలిపారు. కోర్టులో ఇరువర్గాల న్యాయవాదులు వాదనలు వినిపించారు. అనంతరం తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేశారు.

### జగన్ వ్యాఖ్యలు చూసి వంశీ భార్య నవ్వుకున్నారు...

## కొడాలి నానికి ఎందుకంత భయం?: బుద్దా వెంకన్న



అమరావతి: మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై టీడీపీ నేత బుద్దా వెంకన్న మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. నేడు మీడియాతో మాట్లాడుతూ... పిల్ల సైకో వంశీని పరామర్శించేందుకు పెద్ద సైకో వచ్చాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పోలీసులు ఎక్కడున్నా వారి బట్టలు ఊడదీస్తానని చెప్పడం జగన్ సైకో నైజాన్ని మరోసారి బయట పెట్టిందని దుయ్యబట్టారు. రేపు జగన్ తన పిల్లలను కలవాలన్నా కూడా అదే పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని బుద్దా వెంకన్న గుర్తు చేశారు. వంశీని కలిసిన జగన్... నందిగం సురేశ్ ను ఇలా ఎందుకు కలవలేదని ప్రశ్నించారు. ఇక కొడాలి నాని, వల్లభనేని వంశీ, దేవినేని అవినాశ్ అంటే చంద్రబాబుకు అసూయ అని చెప్పడం నవ్వు తెప్పిస్తుందన్నారు. అందుకే జగన్ వ్యాఖ్యలు చూసి వంశీ భార్య అక్కడే నవ్వుకున్నారని, కావాలంటే వీడియో చూసుకోవాలని తెలిపారు. కొడాలి నాని నిన్న జగన్‌తో వచ్చి... మళ్లీ అప్పుడే వెళ్లిపోయారని, సవాళ్లు చేసిన నానికి ఎందుకంత భయం అని ప్రశ్నించారు.గుడివాడలో కొత్త అభ్యర్థి చేతిలో కొడాలి నాని ఓడిపోయినా సిగ్గు రాలేదా అని దుయ్యబట్టారు. వంశీ, నానిలను నిజంగా లోపల వేయాలంటే నెల్లోనే జైలుకు పంపే వాళ్లమన్నారు. విజయవాడలో బీభత్సం సృష్టించాలని జగన్ ప్లాన్ చేశారని ఆరోపించారు. జగన్ హయాంలో అదే పోలీసులను వాడుకుని మా వాళ్లపై అక్రమ కేసులు పెట్టించారని, ఇప్పుడు అదే పోలీసుల సంగతి చూస్తానని ఆయన బెదిరించడం ఏంటని మండిపడ్డారు. ఈసారి పులివెందులలో కూడా జగన్ ఓటమి ఖాయమని బుద్దా వెంకన్న పేర్కొన్నారు. వంశీ, నాని వ్యాఖ్యల వల్లే వైసీపీకి నష్టం జరిగిందని, స్వయంగా ఆ పార్టీ వాళ్లే అంటున్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో లా అండర్ కంట్రోల్‌లో ఉందన్నారు. ఇప్పుడు ఇది చెడగొట్టడమే లక్ష్యంతో జగన్ కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంశీని పరామర్శించిన జగన్ చరిత్రహీనుడిగా మిగిలారన్నారు. వంశీ రౌడీయిజం, బూతుల గురించి జగన్ కు తెలియదా అని ప్రశ్నించారు. వంశీ, కొడాలి నాని, అవినాశ్ ల దాడులు, బూతులను జగన్ సమర్థించారని మండిపడ్డారు.ఇప్పుడైనా జగన్ ప్రజలకు మేలు చేసేలా పని చేయాలని హితవు పలికారు. వంశీ, కొడాలి నానిల నోటి దూల వల్ల ఎంతో మంది ఇబ్బందులు పడ్డారన్నారు. ఇప్పుడు వాళ్లిద్దరి పాపం పండిందని... చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. తాము వాళ్లలాగా చట్టవిరుద్ధంగా పని చేయబోమని, అధికారమదంతో వాగిన వారంతా జైలుకి వెళ్లక తప్పదని బుద్దా పేర్కొన్నారు.

## జగన్ మరో కొత్త డ్రామాకు తెరలేపారు: కొల్లు రవీంద్ర



అమరావతి: ఈసీ ఆదేశాలను ఉల్లంఘిస్తూ వైసీపీ అధినేత జగన్ ఈరోజు గుంటూరు మిర్చియార్డులో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జగన్ పర్యటనపై ఏపీ మంత్రులు విమర్శలు గుప్పిస్తున్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... మిర్చియార్డు పర్యటనతో జగన్ కొత్త డ్రామాకు తెరలేపారని ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో 14 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని... రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదని అన్నారు. దళితుడిపై దాడి చేసిన వల్లభనేని వంశీని జగన్ పరామర్శించడం సిగ్గుచేటని రవీంద్ర విమర్శిం చారు. పోలీసులను, అధికారులను భయపెట్టే విధంగా జగన్ మాట్లాడారని మండిపడ్డారు. ఐదేళ్లపాటు జగన్ దుర్మార్గ పాలనను తట్టుకోలేకపోయిన జనాలు... ఆయనకు కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చారని ఎద్దేవా చేశారు. జగన్ కు రెడ్ బుక్ భయం పట్టుకుందని అన్నారు. రెడ్ బుక్ పేరు వింటేనే వైసీపీ నేతలు భయపడిపోతున్నారని చెప్పారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనపై ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్ ను వంశీ అనుచరులు బెదిరించి తీసుకెళుతున్న వీడియోలు బయటకు వచ్చాయని తెలిపారు. మద్యం దందాల్లో లక్ష కోట్లు తాడేపల్లి ప్యాలెస్ కు తరలించారని ఆరోపించారు. జగన్ లిక్కర్ దందా వల్ల లక్షల మంది లివర్, కిడ్నీ వ్యాధుల బారిన పడ్డారని మండిపడ్డారు. దోపిడీ కోసం జగన్ మద్యం పాలసీ తీసుకొస్తే... తాము ప్రజల ఆరోగ్యం కోసం కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చామని తెలిపారు.

# ప్రతి రైతు యూనిక్ కోడ్ ను పొందాలి



రాయల్ జర్నలిజం (కాకుమాను) సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ క్రాప్, ఈ కేవైసీ లను నమోదు చేసుకుని యూనిక్ కోడ్ ను తప్పనిసరిగా పొందాలని మండల వ్యవసాయశాఖ అధికారిని కే కిరణ్ మై కోరారు. మండల పరిధిలోని వల్లూరు, చిన్న లింగాయపాలెం, కొండ బాల వారి పాలెం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి గారు శ్రీ కె కిరణ్ మై మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో రైతులు వేసిన పంటలు వివరాలను ఆయా ఆర్ఎస్కే లందు ఈ క్రాపు బుకింగ్ చేయించుకోవాల్సిందిగా తరువాత ఈ కేవైసీ కూడా పూర్తి చేయించుకోవాల్సిందిగా రైతులను కోరారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ మినుము, పెసర వేసిన రైతుల పొలాలను పరిశీలించడం జరిగింది. మినిము ,పెసరలో పంటలలో బూడిద తెగులు ఆశిస్తుందని అది రాకుండా ఇండెక్స్ ను స్ప్రే చేసుకోవాల్సిందిగా , తెలియజేశారు, అంతేకాకుండా మన ప్రభుత్వం వారు పొలం గల ప్రతి ఒక్క రైతుకి ఒక యూనిట్ కోడ్ ను జనరేట్ చేపిస్తుందని దానివల్ల ప్రభుత్వం వారు రిలీజ్ చేసే ఫార్మర్ రిలేటెడ్, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పథకాలన్నీ కూడా అర్హత సాధించాలంటే ప్రభుత్వం వారు జారీ చేసే యూనికె కోడ్ ను పొందుతారని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వి ఏ ఏ లు హేమంత్,అంజలి, మేఘన సంధ్య లు, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కేఈసి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ



రాయల్ జర్నలిజం (కుప్పం) ఫిబ్రవరి 19 : కుప్పం ఇంజినీరింగ్ కళాశాల బీటెక్ ప్రథమ సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలను అటనామస్ హొదాలో జనవరి నెలలో నిర్వహించారు. బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్, జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరీక్షల పరిశీలకులు ప్రొఫెసర్ డాక్టర్ విబి చిత్ర, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపల్ డా. ఎస్ భాస్కరన్, హుమానిటీస్ అండ్ సైన్సస్ విభాగాధిపతి మాధవన్, కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎం సోమ సుందరంలు బుధవారం పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఎస్సార్ సుమిత్ర, 93.6% ప్రథమ స్థానం, అదే విభాగానికి చెందిన కే హెచ్ జాహ్నవి పద్మప్రియ 93.5% ద్వితీయ స్థానం, ఆర్ మనోజ్ కుమార్ 92.5% తృతీయ స్థానంలోను విజయం సాధించారు. కళాశాల చైర్మన్ బిసి నాగరాజ్ విద్యార్థులను అభినందించారు.

# పాదగయలో మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష



పిఠాపురం (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 17 : పిఠాపురం పట్టణ పాద గయ క్షేత్రంలో ఈ నెల 26న జరిగే మహాశివరాత్రి ఏర్పాట్లపై బుధవారం కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి క్షేత్రానికి వచ్చి ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా క్షేత్రమునకు సుమారుగా లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని ఈ మేరకు భక్తులు సౌకర్య దృష్ట్యా పూర్తి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని ముఖ్యంగా సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం అత్యంత ప్రాధాన్యం కలిగిస్తున్నట్లు తెలుపుతూ నిభందనల ప్రకారమే భక్తులకు స్వామివార్ల దర్శనం కలిగిస్తామన్నారు. దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఎటువంటి విఐపి దర్శనం కోసం ఆలయ అధికారులు, భక్తులను ఇబ్బంది పెట్టవద్దని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్, ఆర్డీవో ఎస్ మల్లిబాబు, దేవాదాయ శాఖ డీసీ డివిఎల్వి రమేష్ బాబు, తహశీల్దార్ పి గోపాలకృష్ణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్, పట్టణ ఎస్ఐలు, క్షేత్ర కార్య నిర్వహణ అధికారి కాట్నం జగన్మోహన శ్రీనివాస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల ద్వారా ఇళ్ళు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలి

## బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 19 : పక్కాగృహాల నిర్మాణాలలో ప్రభుత్వం లక్ష్యాలను చేరుకోడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. గృహ నిర్మాణాలపై సంబంధిత శాఖ అధికారులతో బుధవారం ఆయన స్థానిక కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు. పక్కా గృహాల నిర్మాణ లక్ష్యాలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. మొదటి త్రైమాసంలో బాపట్ల జిల్లాకు 4,898 గృహాలు పూర్తి చేయాలని లక్ష్యం అన్నారు. ప్రస్తుతం 290 మాత్రమే పూర్తి చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. మిగినవన్ని మార్చిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గృహ నిర్మాణాలలో పని దినాలు కల్పించాలన్నారు. నిర్దేశించిన మాదిరిగా 90 పని దినాలు చూపి లబ్ధిదారులకు కూలి సొమ్ము చెల్లించాలన్నారు. అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు వ్యక్తిగత మరుగుదొడ్లు ప్రతి ఇంటికి ఉండాలన్నారు. నిర్మాణమైన గృహాలలో మరుగుదొడ్లు నిర్మించుకుంటే అలాంటి వారికీ త్వరగా బిల్లులు చెల్లించాలని ఆదేశించారు. ఆర్థికంగా వెనుకబడిన లబ్ధిదారులకు ఇల్లు నిర్మించి ఇవ్వడానికి స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా ఇళ్ళు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాలు జరిగిన కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని సూచించారు. లబ్ధిదారులను చైతన్యపరిచడం, గృహాలు నిర్మించుకునేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఈఇలు, డిఈలు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.



# ఆలపాటి రాజాని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం: వేగేశన



రాయల్ జర్నలిజం(బాపట్ల) పిబ్రవరి 19 : బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ లో జిల్లా ఇంచార్జి, రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల, గృహ నిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారథి , రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఉమ్మడి గుంటూరు-కృష్ణ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టభద్రులతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు ,ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ మానం నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీల కులు రూపానందరెడ్డి , బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి ,బాపుడా చైర్మన్ సలగల రాజ శేఖర్ బాబు ,బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ ,ఆప్ కో చైర్మన్ సజ్జా హేమలత ,తెలుగుదేశం పార్టీ నాయకులు చీరాల గోవర్ధన్ రెడ్డి , బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ మెంబర్ ముప్పలనేని సుశాంత్ , పమిడి భాస్కరరావు,బాపట్ల పట్టణ బిజెపి అధ్యక్షులు బాల నారాయణ , బాపట్ల మండలం బీజేపీ అధ్యక్షులు శ్రీరామయ్య , తెలుగుదేశం పార్టీ బాపట్ల రూరల్ అధ్యక్షుడు ముక్కామల శివ, కావూరి శ్రీనివాస్ రెడ్డి, పల్లం జీవన్, ఆంధ్రేయ, జాషువా,కూచిపూడి ఝాన్సీ రాణి, జిట్టా ప్రమీల రాణి, నజమ, మాధురి, షాలెం రాజు,వంశి, ప్రసాదు,మరియు బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ధ్వజారోహణంతో వేడుకగా శ్రీ కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**తిరుపతి** (రాయల్ జర్నలిజం **ఫిబ్రవరి 19:**

తిరుపతి శ్రీకపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు బుధవారం ఉదయం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. అర్చకుల వేదమంత్రోచ్చారణ, శంఖనాదాలు, శివనామస్మరణ మధ్య ధ్వజారోహణ ఘట్టం శాస్త్రోక్తంగా జరిగింది. పంచమూర్తులైన శ్రీ సోమస్కంధమూర్తి, శ్రీ కామాక్షి అమ్మవారు, శ్రీ వినాయక స్వామి, శ్రీ చండికేశ్వరస్వామి, శ్రీ వల్లి, దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామివారి ఉత్సవమూ ర్తుల సమక్షంలో ఉదయం 5.20 గంటలకు మకర లగ్నంలో నంది చిత్రంతో కూడిన వస్త్రాన్ని ధ్వజపటానికి చుట్టి ధ్వజస్తంభంపైకి అధిరోహింపచేశారు. ఏడాదికోసారి ధ్వజస్తంభానికి విశేష అభిషేకం: ధ్వజారోహణంలో భాగంగా మొదట ధ్వజపటం అధిరోహణ, ఆ తరువాత ధ్వజస్తంభానికి అభిషేకం, బలి, నివేదన, దీపారాధన, ఉపచారాలు నిర్వహిం చారు. ఏడాదికోసారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ధ్వజారోహణం రోజున మాత్రమే ధ్వజస్తంభానికి విశేషంగా అభిషేకం చేస్తారు. పెరుగు, చందనం, విభూది, పన్నీరు, పలురకాల పండ్లరసాలతో వేడుకగా ధ్వజస్తంభానికి అభిషేకం జరిగింది. దీపారాధనలో భాగంగా రథహారతి, నక్షత్రహారతి, సద్యజాతాది దీపారాధన, కుంభహారతి నిర్వహించారు. ఆ తరువాత ఛత్రం, చామరాలు, అద్దం, సూర్యచంద్రులు, విసనకర్ర, ధ్వజంతో ఉపచారాలు చేశారు. అదేవిధంగా రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణవేదాల్లోని మంత్రాలను పఠించారు. కంకణభట్టర్ శ్రీ స్వామినాధ గురుకు ల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు శ్రీ మణివాసన్ గురుకుల్ మీడియాతో మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల్లో భాగంగా 10 రోజులపాటు ఉదయం 7 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయని తెలిపారు. ఫిబ్రవరి 26న శివరాత్రి పర్వదినం విశేషంగా జరుగనుందని చెప్పారు. ఫిబ్రవరి 27న కల్యాణోత్సవం, ఫిబ్రవరి 28న త్రిశూల స్నానం, ధ్వజావరోహణం జరుగనున్నాయని, భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.అనంతరం శ్రీ సోమస్క ందమూర్తి (శివుడు, పార్వతి, సుబ్రహ్మణ్యస్వామి), శ్రీ కామాక్షి అమ్మవారికి పల్లకీ ఉత్సవం నిర్వహించారు. పల్లకీపై స్వామి, అమ్మవారు తిరుపతి పురవీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ దేవేంద్ర బాబు, ఏఈవో శ్రీ సుబ్బరాజు, సూపరింటెండెంట్ శ్రీ చంద్రశేఖర్, అర్చకులు శ్రీ ఉదయ గురుకుల్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# "గ్రామీణ భారత మహోత్సవం - ఆంధ్రప్రదేశ్ 2025" కు పోటెత్తిన మహిళలు

**విజయవాడ,**

ఎంతో ప్రతిష్టాత్మక్మంగా ప్రారంభమైన "గ్రామీణ భారత మహోత్సవం %-% ఆంధ్రప్రదేశ్ 2025" ను ఈ నెల 14 న మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ప్రారంభించడం జరిగిందని నాబార్డు డీజీఎం మురాలీ మోహన్ బెహ్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ భారతదేశ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటైన ఈ ప్రదర్శన ను ఇప్పటి వరకు 10 వేల మంది సందర్శించగా వివిధ వస్తువుల కొనుగోళ్ల ద్వారా రూ. 35 లక్షల ఆదాయం వచ్చిందన్నారు..నగర ప్రజలతోపాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారికి వివిధ రాష్ట్రాల నుంచి ఏర్పాటైన కళాఖండాలు, వస్త్రాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. దేశంలోనే వివిధ రాష్ట్రాల నుంచి నైపుణ్యం కలిగిన చేనేత మరియు హస్త కళాకారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులు ఇందులో ప్రదర్శిస్తున్నారన్నారు.. గ్రామీణ భారతదేశ అభివృద్ధి కోసం నాబార్డు చేస్తున్న సమగ్ర కృషిని నగర ప్రజలు మరింత ఆదరించాలన్నారు. ఈ రాష్ట్ర స్థాయి ప్రదర్శన ఈనెల 24 (ఆదివారం) తో ముగియనున్నదని నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రదర్శనలో రాష్ట్ర సాంప్రదాయ హస్తకళల్లో మంగళగిరి పట్టు, ఉప్పాడ, పొందూరు ఖద్దరు, తెలంగాణ ప్రత్యేకతలైన నారాయణపేట సిల్క్ %ఒ% కాటన్ చీరలు



ఉన్నాయన్నారు. అలాగే శ్రీకాకుళంలోని సిక్కోలు కాటన్ చీరలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. తిరుపతికి చెందిన బాలాజీ హస్త కళలు, ధర్మవరం పట్టు చీరలు, శ్రీ బాలాజీ కాటన్ సిల్క్, కొండపల్లి, ఏటికొప్పాక వంటి సంప్రదాయ కళాఖండాలతో పాటు, తమిళనాడు నుండి ప్రత్యేకంగా వచ్చిన నవసారిగై OFPO పట్టు చీరలు కూడా ఈ ప్రదర్శనలో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు.

# జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రతిపాదించిన పనులు కార్యరూపం దాల్చే విధంగా చొరవ తీసుకోవాలి:కలెక్టర్ పి. ప్రశాంతి



రాజమహేంద్రవరం రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 19 :రానున్న ఆగస్టు నాటికి జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి కోసం ప్రతిపాదించిన పనులు కార్యరూపం దాల్చే విధానం చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా పర్యాటక కమిటీ (%ఙుజ%) సమావేశం కలెక్టర్ పి. ప్రశాంతి అధ్యక్షతన నిర్వహించగా, ఇంచార్జి జిల్లా ఫారెస్ట్ అధికారి రవీంద్ర దామా, జిల్లా రెవిన్యూ అధికారి టి. సీతారామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధికి వివిధ ఏజెన్సీ లను గుర్తించి ప్రత్యేక ప్రతిపాదనలతో చర్యలను చేపట్టాల్సి ఉందన్నారు. జాతీయ రహదారి 216-ఏ పర్యటక ప్రాంతంగా నర్సరీల స్టాల్స్‌ను అభివృద్ధి చేయడానికి ఆసక్తి చూపుతున్న వారిని గుర్తించాలన్నారు. కడియం నర్సరీలు, ఫ్లవర్ మార్కెట్ వర్గాలు, స్వయం సహక సంఘాలు, చేనేత కుటుంబాలను గుర్తించి లీజ్ పద్ధతిలో షాప్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పొట్టిలంక నుండి కడియావు లంక వరకు కేటాయించబడిన స్టాల్స్ నిర్దిష్టమైన పరిణామంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదే సమయంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నీరు, విద్యుత్, సిసి కెమెరా సౌకర్యం కల్పించాలని సూచించారు. లీజు ధర విషయంలో కమిటీ మరోసారి సమావేశాన్ని నిర్వహించి లీజు ధరను నిర్ణయించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి చూపుతున్న వర్గాల నుంచి దరఖాస్తులని స్వీకరించే విషయంలో నర్సరీ అసోసియేషన్ అభ్యర్థించిన బిడ్డింగ్ సమయం దరఖాస్తుల ఆహ్వానాల కోసం తగిన సమయం ఇవ్వాలని స్పష్టం చేశారు. సాధ్యత అంశాల మేరకు పర్యాటక రంగం అభివృద్ధికి దశల వారీగా ప్రణాళికలతో కూడిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కడియపులంక ప్రాంతంలో బోటింగ్ సౌకర్యం ఒక కిలో మీటర్ తో చేపట్టి, దశల వారీగా నిడివి పెంచుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసారు. వేమగిరి నుండి కడియపులంక కెనాల్ వరకు 10 సీట్ల డీలక్స్ బోట్స్ ఏర్పాటు శిల్పారామం సొసైటీని అభివృద్ధి చేసేందుకు కడియపు లంకలో అనువైన భూమిని గుర్తించాలన్నారు.హేవ్‌లాక్ వంతెన కోసం మార్పిడి ప్రక్రియను , టూరిజం బడ్జెట్ హోటల్‌ను అభివృద్ధి చేయడానికి , 5 స్టార్ హోటల్ నిర్మాణానికి భూమిని గుర్తించడం, బ్రిడ్జ్ లంక ద్వీపంలో టూరిజం అడ్వెంచర్ కార్యకలాపాలను , ఫ్లోటింగ్ రెస్టారెంట్ నిర్వహణ కార్యకలాపాలు , ట్రీ హట్స్, గ్లాస్ హౌస్ లతో కూడి పర్యటక ప్రాంతాలు గా తీర్చిదిద్దాలన్నారు. కడియం నర్సరీ లకు సంబంధించిన కొత్త కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పుణ్యక్షేత్రం తదితర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి చెందిన డీపిఆర్ లు సిద్ధం చేయాలని కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. నగర వనం తదితర పర్యాటక ప్రదేశాల్లో అభివృద్ధి, విడిది , సాహస క్రీడలు ఏర్పాటు చేయాలని సూచించారు.రంపచోడవరం పరిధిలో ఈకో టూరిజం ఆధారిత ప్రాజెక్టు లతో కూడిన పలు అభివృద్ధి పనులు ఈ ప్రాంతానికి అనువైన వాటిని అడాప్ట్ చేసుకోవడానికి సాధ్య సాధ్యాలు ప్రతిపాదనలు, నగర పాలక సంస్థ కమీషనర్ తో సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర ప్రాజెక్టు నివేదిక అందచేయాలని డి ఎఫ్ వో రవీంద్ర దామా ను కోరారు.ఈ సమావేశం లో ఇంచార్జి జిల్లా ఫారెస్ట్ అధికారి రవీంద్ర దామా, జిల్లా రెవిన్యూ అధికారి టీ సీతారామ మూర్తి , జిల్లా పర్యటన అధికారి పి వెంకట చలం, జిల్లా సూక్ష్మ నీటిపారుదల అధికారి ఏ. దుర్గేష్. ఇరిగేషన్ ఎస్ ఈ - కే. గోపీనాథ్ , కడియం నర్సరీ నూతన అసోసియేషన్ అధ్యక్షులు రత్నం అయ్యప్ప , ఆర్ ఎం సి అదనపు కమీషనర్ పివి రామలింగేశ్వర, ఆర్ ఎం సి ఎస్ ఈ - జీ. పాండురంగ రావు, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ బి సుజాత కుమారి, కడియం ఇంచార్జి తసీల్దార్ సునీల్ , ఎంపీడీవో టూరిజాం అధికారులు, వివిధ ఏజెన్సీ ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు




కాకినాడ (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 19 : ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. సువర్ణ రత్న శ్రీపతి, రాజనీతి దురంధర, ప్రౌఢ సింహాసనాదీశ్వర, రాజాధిరాజ మహారాజ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాల, పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి)లో జరిగాయి. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు పూలమాల వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ గిరిల్లా యుద్ధతంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారత దేశ రాజులలో అగ్రగణ్యుడని అన్నారు. రాజనీతిజ్ఞుడిగా, దేశభక్తుడిగా ప్రసిద్ధి చెందిన శివాజీ మహారాజ్ పటిష్ఠమయిన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేశారు. ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటు పడ్డారని అన్నారు.యుద్ధంలో ఓడిపోయిన శత్రువుల రాజ్యంలో ఉన్న యుద్ధం చేయలేనివారికి, స్త్రీలకు,పసివారికి సహాయం చేశారని తెలిపారు.విద్యార్థులు క్రమ శిక్షణగా ఉంటూ,దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలైన జాస్మిన్ , స్నేహవల్లిలకు బహుమతులను అందించారు. మహానుభావుల జయంతి వేడుకలు నిర్వహించడం, వారిని స్మరించడం మంచి సంప్రదాయమని,ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి,డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ, ఇన్చార్జి ఎన్. మూర్తి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు,ఐ.గౌరీ ప్రియ,విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రేతాయుగ ప్రతీక "భద్రాచలపాదయాత్ర"

## 14వార్షికాలు పూర్తి చేసిన గురుస్వామి వాసుదేవ ఆచార్యను సత్కరించిన గణపతి పీఠం



కాకినాడ (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 19 : త్రేతాయుగంలో శ్రీరామునికి14ఏళ్ల వనవాసంలో పాదయాత్ర చేసి ద్వాపర యుగంలో శ్రీకృష్ణుని భాగ్యం పొందారని ద్వాపర యుగంలో పాండవుల వనవాస పాదయాత్ర తో ధర్మం నిలిచిందని కలియుగంలో ఆదిజగద్గురువులు చేసిన పాదయాత్రలను అనుసరించడం వలన మూడు తరాల ప్రారబ్ధ కర్మల పరిహారం కలుగుతుందని భద్రాచల పాదయాత్రికుల గురుస్వామి వాసుదేవ ఆచార్య (ఉంగరాల వీర వెంకట సుబ్బారావు) పేర్కొన్నారు. గత 8 నుండి 18వరకు 9రోజులపాటు 200 మంది హనుమ దీక్షా పరులతో 14వ భద్రాచల రథోత్సవ పాద యాత్రను పూర్తి చేసిన సందర్భంగా భోగిగణపతిని దర్శించి పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠం ఉపాసకులు దూసర్ల పూడి రమణ రాజు పట్టుశేష వస్త్రాల తో సత్కరించి శ్రీవారి జ్ఞాపికను అందజేశారు. దైవసంకల్పంగా ఆధ్యాత్మిక ప్రముఖులు గళ్లా సుబ్బారావు ఉంగరాలసుబ్బారావు గిడుతూరి వీరభద్రరావు మున్నగు సీనియర్ సిటిజన్స్ ముగ్గురు ఏకోన్ముఖమై తొలుతగా భోగిగణపతి పీఠంలో సత్సంకల్పం చేసి 2012 విజయ నామ సంవత్సర మహాశివరాత్రి నాడు ప్రత్యేక పూజలతో చేపట్టిన భద్రాచల పాదయాత్ర 14ఏళ్లుగా నిర్విఘ్నంగా జరుపుకుని జిల్లాలోని పలు ప్రాంతాల్లో శ్రీరామ ఆలయాలు నిర్మించడం శ్రీవారి వైభవంగా పీఠంచరిత్రలోనిలిచినసువర్ణ అధ్యాయమని రమణరాజు పేర్కొన్నారు.

# మార్చిలో కాకినాడ ప్రెస్ క్లబ్ ఎన్నికలు

కాకినాడ (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 19 :జర్నలిస్టు మిత్రులకు గత ఐదేళ్ళుగా విశిష్ట సేవలందిస్తుంది కాకినాడ ప్రెస్ క్లబ్. ఈ క్లబ్ కు అధికారికంగా మార్చిలో మహాజన సభ నిర్వహించి, ఎన్నికలు నిర్వహించేందుకు క్లబ్ పెద్దలు సన్నాహాలు చేస్తున్నారు. నూతన సభ్యత్వ నమోదు, ప్రస్తుత సభ్యుల సభ్యత్వ రెన్యువల్ కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తుం ది. ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏకాభిప్రాయంతో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఫిబ్రవరి నెలాఖరు వరకూ కొనసాగుతుంది. రూ.100లు సభ్యత్వ రుసుం చెల్లించి సుమారుగా చాలా మందికి పైగా జర్న లిస్టులు సభ్యత్వం పొందిన విషయం తెలిసిందే. క్లబ్ పూర్వ సభ్యులు రెన్యువల్ చేయించు కోవడం, ఆ పై నూతన సభ్యత్వాలు తీసుకునేందుకు జర్నలిస్టు మిత్రులు ముందుకు వస్తుండటాన్ని ఆహ్వానిస్తున్నాము. సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తయిన వెంటనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలియజే స్తున్నాము.

# ఉన్నత చదువులకు 10వ తరగతి తొలి మెట్టు



అమలాపురం (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 19 : ఉన్నత చదువులకు 10వ తరగతి తొలిమెట్టని.రామన్న పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణతకు సమన్వయంతో పాటుపడాలని జిల్లా విద్యా శాఖ అధికారి షేక్ సలీం భాష ఉపాధ్యాయులు ఎంఈఓ లకు బుధవారం ఒక ప్రకటన ద్వారా సూ చించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగ తులు నిర్వహించాలని, పదవ తరగతి పరీక్షల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులు. నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. విద్యా ర్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిం చి అవ సరమైన స్టడీ మెటీరి యల్ అందించాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి పరీక్షలు పూర్తయ్యే వరకు క్రమం తప్పకుండా పాఠశాలకు పంసవలసిందిగా కోరాలన్నారు. వంద రోజులు కార్యాచరణ ప్రణాళిక, నాలుగు మోడల్ ప్రశ్నప త్రాలను ప్రత్యేకంగా తయారు చేసి విద్యా ర్థులతో ప్రాక్టీస్ చేయిం చాలని ఎంఈఓ లకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగ తులు నిర్వహించాలని, పాఠ శాలల్లో ఇందుకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని ఎంఈఓలను ఆదేశిం చారు. వసతులు ఏర్పాటుతో పాటుగా సాయంత్రం విద్యార్థులు అలసిపోకుండా స్నాక్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉన్నత విద్యకు పదోతరగతి మొదటి మెట్టని విద్యార్థినీ, విద్యార్థులలో పరీక్షలంటే ఉన్న భయాన్ని బిడియాన్ని పోగొట్టి, వారిలో స్ఫూర్తిని నింపాలన్నారు. పదోతరగతి పరీక్షల ఉత్తీ ర్ణతలో ఆశించిన ఫలితాలు సాధించేలా విద్యార్థులను సమాయత్తం చేయవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఇంజనీరింగ్, డాక్టర్, తదితర ఉద్యోగాలకు ముందు మెట్టు పదోతరగతి ఉత్తీర్ణతేనని వీటిలో మంచి మార్కులు సంపాదిస్తే భవి ష్యత్తులో కోరుకున్న ఉన్నత విద్యను పొందుతారన్నారుఇష్టపడి చదివితేనే మంచి ఫలితాలు వస్తాయని విద్యా ర్థులకు సూచించాలన్నారు ప్రతివిద్యార్థి జీవితంలో పదవ తరగతి చాలా ముఖ్యమైన దశని. ఈ దశలో పరీక్షలు కీలకమని బాగా చదువుకుని మంచి మార్కులు సాధించి, మంచి కోర్సులను ఎంపిక చేసుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు కృషి, పట్టు దల,క్రమశిక్షణే విజయానికి సోపానమని పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని అదే స్ఫూర్తితో చదవాలన్నారు. కష్టపడి చదివి మంచి మా ర్కులు సాధించి ఉన్నత ఆశయాలను చేరుకోవాల న్నారు విద్యార్థుల భవిష్య త్తును దృష్టిలో ఉంచుకోవడం తో పాటుగా పదో తరగతి పరీక్షల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపడమే లక్ష్యంగా ప్రతీ సబ్జెక్టులో ఉత్తమ మార్కులు పొందేలా ఉపాధ్యాయులు కృషి సల్పాలన్నారు.

# సామర్లకోట:పట్టభద్రుల ప్రతినిధిగా పేరాబత్తులను గెలిపిద్దాం



పెద్దాపురం (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 19 :గ్రాడ్యుయేట్స్ ప్రతినిధిగా పేరాబ త్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి శాసనమండలికి పంపిద్దా మని పెద్దాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎలక్షన్ అబ్జర్వర్ బోళ్ల వెంకటరమణ పట్టభద్రులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని 23వ వార్డులో ఉన్న మెరీ ఇమ్మక్యూలేట్ హై స్కూల్ మరియు సత్యనారాయణపురం ప్రాంత ంలో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో సామర్లకోట పట్టణ అధ్యక్షులు అడబాల కుమారస్వామి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్,మరియు 23వ వార్డ్ ఇంచార్జ్ లు పడాల వీరబాబు, కాళ్ల గోవిందు తదితరులు కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఉపాధ్యాయ ఓటర్లను కలిసిఎమ్మెల్సీఅభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ కు ఓటు వేయమని అభ్యర్థించారు.

# భాజాపా ఆధ్వర్యంలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



కాకినాడ రూరల్, రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 19 : కాకినాడ రూరల్ మండలం భాజపా ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ పుట్టినరోజు వేడుక లను ఘనంగా నిర్వహించారు.శివాజీ జయంతి సందర్భంగా ఇంద్రపాలెం గ్రామంలో ఉన్న చత్రపతి శివాజీ కౌశ్య విగ్రహానికి భాజపా నాయకులు పూల దండలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా భాజపా జిల్లా కార్యదర్శి కాళ్ల ధనరాజు మాట్లాడుతూ చత్రపతి శివాజీ నిస్వార్థంగా ప్రజలను పరిపాలి ంచారని,మచ్చ లేని వ్యక్తిత్వంతో అందరికీ ఆదర్శంగా అన్నారు. 27 ఏళ్లపాటు యుద్ధాలలో గడిపి హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచి మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పారని అన్నారు. భారతదేశ రాజులలో అగ్రగన్యుడైన శివాజీ ప్రజల కోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డాడని అన్నారు. యుద్దాలలో పవిత్ర స్థలాలను ధ్వంసం చేయక అన్ని మతాలకు అనుకూలంగా ఉండి పరమతస్తులను కూడా గౌరవించిన గొప్ప మానవతావాది ఛత్రపతి శివాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో కె.గంగరాజు, జిల్లా కార్యదర్శి చోడిశెట్టి రమేష్ బాబు, జిల్లా ట్రెజరర్ పైడ రవీంద్ర, జిల్లా కార్యదర్శి గట్టి సత్యనారాయణ, ఘంటసాల గోవిందరాజులు,గౌతు చిన్న, ముసలిగంటి సురేష్,రాంబాబు,కర్రి సత్యనారాయణ రాజు,జయలక్ష్మి, పార్థు తదితరులు పాల్గొన్నారు.

# "బిజెపి - వారధి" కార్యక్రమంలో పిర్యాదులు స్వీకరిస్తున్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



అనపర్తి (రాయల్ జర్నలిజం) ఫిబ్రవరి 19 : విజయవాడలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న "బి.జె.పి - వారధి" కార్యక్రమంలో భాగంగా సమస్యలపై ప్రజల నుండి పిర్యాదులు స్వీకరిస్తున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూపూడి రంగరాజు, బిజెపి వారధి కో ఆర్డినేటర్ సుభాషిణి.

# మరోసారి వార్తల్లోకి కుమారి ఆంటీ.. సీఎం రేవంత్ రెడ్డిపై మరీ ఇంత అభిమానమా..?



హైదరాబాద్: కుమారీ ఆంటీ మరోసారి వార్తల్లో నిలిచారు. తన ఇంట్లోని పూజ గదిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టుకున్న ఆమె.. దేవుళ్లతో పాటుగా రేవంత్ రెడ్డికి కూడా పూజలు చేస్తున్న వీడియో తాజాగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మాదాపూర్ దుర్గం చెరువు ప్రాంతంలో ఉన్న ఆమె ఫుడ్ స్టాల్‌ను గతంలో పోలీసులు తొలగించేందుకు ప్రయత్నించగా.. సీఎం రేవంత్ స్పందించి తొలగించవద్దని ఆదేశించారు. దీంతో రేవంత్ రెడ్డిపై ఆమె ప్రత్యేక అభిమానాన్ని పెంచుకున్నారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో కుమారీ ఆంటీ ఎంత ఫేమస్సో అందరికీ తెలిసిందే. సోషల్ మీడియా యూజ్ చేసే ప్రతి ఒక్కరికీ ఆమె సుపరిచితురాలే. హైదరాబాద్ నగరంలో అత్యంత ఖరీదైన ఏరియాగా పేరున్న మదాపూర్ ఐటీసీ కోహినూర్ సమీపంలో ఆమె ఫుడ్ స్టాల్ నిర్వహిస్తుంటారు. అక్కడ ఎన్నో ఫుడ్ స్టాల్స్ ఉన్నా.. రుచికరమైన భోజనంతో పాటు ఆప్యాయతతో కూడిన మాటలతో కుమారీ ఆంటీ కస్టమర్లను తమ వైపు తిప్పుకుంటుంది. ఇదే విషయాన్ని కొంత మంది ఫుడ్ వ్లాగర్స్ తమ సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేయటంతో.. ఆమె ఒక్కసారిగా సెలబ్రెటీ అయిపోయారు. గత రెండేళ్లుగా సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా కుమారీ ఆంటీనే దర్శనమిచ్చేది. సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, యువత మాత్రమే కాకుండా సినిమా సెలెబ్రిటీలు కూడా ఆమె ఫుడ్ స్టాల్‌కు క్యూ కట్టారు.అయితే నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు పక్కన స్టాల్ నిర్వహిస్తున్నారని.. ఆ రూట్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని కుమారీ ఆంటీ ఫుడ్ స్టాల్ తొలగించేందుకు జీహెచ్ఎంసీ, పోలీసులు సిద్ధమయ్యారు. దీంతో కుమారీ ఆంటీ ఆవేదన వ్యక్తం చేయగా.. డైరెక్టుగా సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకున్నారు. ఆమె ఫుడ్ స్టాల్ తొలగించొద్దని ఆదేశించారు. తాను కూడా ఫుడ్ స్టాల్ సందర్శిస్తానని చెప్పారు. ఆ తర్వాత... గతేడాది సంభవించిన వరదల్లో ఖమ్మం జిల్లాల్లో అపార నష్టం వాటిల్లగా.. కుమారీ ఆంటీ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి రూ.50 వేల విరాళం కూడా అందించారు.ఇక గతంలో తన ఫుడ్ స్టాల్ తొలగించొద్దని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె ప్రత్యేక అభిమానాన్ని పెంచుకున్నారు. ఆయన్ను దేవుడిగా ఆరాధిస్తున్నారు. అందుకు సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కుమారీ ఆంటీ ఇంట్లో పూజ చేస్తున్న ఓ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఆ వీడియోలో దేవుళ్ల ఫోటోలతో పాటుగా పక్కనే సీఎం రేవంత్ రెడ్డి ఫోటో కూడా ఉంది. దేవుళ్లకు హారతి ఇచ్చిన కుమారీ ఆంటీ పూజ గదిలో పక్కనే ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఫోటోకు మొక్కుతున్న వీడియోను కొందరు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. సాయం చేసిన సీఎం రేవంత్ రెడ్డిని కుమారీ ఆంటీ మర్చిపోలేదని.. ఆయన్ను దేవుడిలా భావిస్తూ పూజలు చేస్తున్నారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. సాయంలోనే దేవుడు ఉంటాడని.. తనకు అండగా నిలిచిన సీఎం రేవంత్‌కు పూజలు చేయటం ఆమె గొప్పతనమని కొనియాడుతున్నారు.

# తిరుమలలో ఎన్ని గదులున్నాయో తెలుసా.. రోజుకు ఎన్ని లడ్డూలు తయారు చేస్తారంటే



అమరావతి : టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి తిరుమలకు సంబంధించిన కీలకమైన సమాచారాన్ని వెల్లడించారు. తిరుపతిలో మూడు రోజుల అంతర్జాతీయ ఆలయ కన్వెన్షన్ ఎక్స్‌పోలో వివరాలను చెప్పారు. టీటీడీ చరిత్ర, పాలన, శ్రీవారి దర్శన నిర్వహణ, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, ఉద్యోగులు, సిబ్బంది, ట్రస్ట్ అంశాలను ప్రస్తావించారు. దేశంలోని ఆలయాలకు టిటిడి పాలన ఆదర్శం అన్నారు అడిషనల్ ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి. శ్రీవారి దర్శనంలో అధిక శాతం సాధారణ భక్తుల కోసం కేటాయిస్తున్నామన్నారు.దేశంలోని అన్ని దేవాలయాలకు తిరుమల తిరుపతి దేవస్థానాలు (టీటీడీ) నిర్వహణ ఆదర్శమన్నారు టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుపతిలోని ఆశా కన్వెన్షన్‌లో జరుగుతున్న మూడు రోజుల అంతర్జాతీయ ఆలయ కన్వెన్షన్ ఎక్స్‌పో లో రెండవ రోజు అదనపు ఈవో 35 నిమిషాలపాటు టీటీడీ చరిత్ర, పాలన, శ్రీవారి దర్శన నిర్వహణ, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, ఉద్యోగులు, సిబ్బంది, టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వివిధ సంస్థలు, ట్రస్టులు, ఇతర సేవల గురించి పూర్తి సమాచారాన్ని అందించారు, టీటీడీ అందిస్తున్న సేవలపై చూపరులను, ఆహ్వానితులను ఆకట్టుకుంది.'తిరుమలకు ఏడాదిలో సగటున 2.50 కోట్ల భక్తులు వస్తున్నారు. టీటీడీలో 66 శాఖలు ద్వారా భక్తులకు విస్తృతంగా సేవలు. సరాసరి రోజుకు 70 వేల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకుంటారు. భక్తులకు నిరంతరం అన్నప్రసాదాలు, పారిశుద్ధ్య సౌకర్యాలు తదితర సేవలు అందిస్తున్నాం. తిరుమలలో భక్తులు వేచియుండేందుకు 63 వెయిటింగ్ కంపార్ట్‌మెంట్‌లు.. చక్కగా రూపొందించబడిన క్యూ లైన్ వ్యవస్థ ఉంది. రోజులో ఎక్కువ శాతం సాధారణ భక్తులు శ్రీవారిని దర్శించుకునేందుకు సమయం కేటాయించాం. భక్తులకు సాధారణ దర్శన సమయం దాదాపు 12 గంటలు, శనివారాలు, ఆదివారాల్లో 17 గంటలకు పైగా ఉంటుంది' అన్నారు.'భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం, రోజువారీ వచ్చే భక్తుల సంఖ్య ఆధారంగా దర్శన ప్రణాళికలు మారుతున్నాయి. సుమారు 60 వేల మంది యాత్రికులకు వసతి కల్పించే 7600 గదులు, 5 పీఏసీలు ఉన్నాయి. తిరుమలలో ప్రతిరోజూ సగటున 80 వేల మంది భక్తులకు అన్నప్రసాదం అందిస్తున్నాం. భక్తులకు అన్నప్రసాదాలు అందించేందుకు మూడు వంటశాలలు. ప్రతిరోజూ 3.5 లక్షల లడ్డూ ప్రసాదాలు అందుబాటులో ఉంచబడతాయి. శ్రీవారి దర్శనం, వసతి, అన్నప్రసాదాలు, పారిశుద్ధ్య సేవలు అందించటమే కాకుండా వివిధ ధార్మిక %-% సామాజిక-సంక్షేమ కార్యకలాపాలను కూడా టీటీడీ నిర్వహిస్తుందని అదనపు ఈవో వివరించారు. టీటీడీ కేవలం ఆలయ పరిపాలనకే పరిమితం కాదు, విస్తృత సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోంది' అన్నారు.'దేశవ్యాప్తంగా సనాతన ధర్మాన్ని విస్తృతంగా తీసుకెళ్లేందుకు అన్నమాచార్య, దాస సాహిత్యం, ఆళ్వార్ దివ్యప్రబంధం, హిందూ ధర్మ ప్రచార మరియు ఇతర ప్రాజెక్టులు ద్వారా ముందుకు తీసుకెళ్తున్నాం. తెలుగు, తమిళం, కన్నడ మరియు హిందీ భాషలలో శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్.. ఆరు భాషలలో సప్తగిరి మాసపత్రిక ఉంది. 14 ఆసుపత్రులు, డిస్పెన్సరీలు ఉన్నాయి. ప్రతిరోజు 1914 మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారు, 207 టాయిలెట్ బ్లాక్‌లు ఉన్నాయి, ప్రతిరోజూ 90 టన్నుల వ్యర్థాల చెత్త పోగవుతోంది. తిరుమలలో భక్తులకు ధర్మ రథం ద్వారా ఉచిత రవాణా అందిస్తున్నాం. తిరుపతి నుంచి ప్రతిరోజూ ఆర్టీసీ బస్సులు ద్వారా సాధారణ భక్తులు తిరుమల చేరుతున్నారు. ప్రత్యేక సందర్భాలలో 2400 ఆర్టీసీ బస్సుల సేవలు.. దాదాపు 1600 ఆర్టీసీ బస్సులు సేవలందిస్తున్నాయి'అని వివరించారు.'35 విద్యా సంస్థలలో దాదాపు 20 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. దేశవ్యాప్తంగా 61 దేవాలయాలు ఉన్నాయి.. 04 గోసంరక్షణ శాలలు ఉన్నాయి. వేద, వారసత్వ సంరక్షణతో సహా 8 ట్రస్టులు ఉన్నాయి.. 7000 మంది రెగ్యులర్ ఉద్యోగులు భక్తులకు సేవలు అందిస్తున్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, శ్రీవారి సేవ వాలంటీర్లు, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ సేవలు అందిస్తున్నారు. కుష్ఠురోగులకు ఎస్వీ పేదల గృహం, వృద్ధులు, నిరాదరణకు గురైన వారికి కరుణాధామం, అనాధలకు విద్య , వసతి, భోజనంతో ఎస్వీ బాలమందిరం-, చెవిటి, మూగ పాఠశాల, ప్రత్యేక సామర్థ్యం ఉన్న విద్యార్థుల కోసం పాలిటెక్నిక్ కళాశాల ఉన్నాయి. టీటీడీ అన్ని సేవలను డిజిటలైజేషన్ ద్వారా ముందుకు సాగుతోందని, రాబోయే రెండు మూడు సంవత్సరాలలో మరింతగా డిజిటలైజేషన్ ను వినియోగించి సేవలు అందిస్తాం. భక్తులకు పారదర్శక సౌకర్యాలను అందించాలనే ఉద్దేశ్యంతో ఐటీ కార్యకలాపాలను జోడించి 100% సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాము'అన్నారు.

# సికింద్రాబాద్ స్టేషన్‌లో కీలక మార్పులు - ఎంట్రీ, ఎగ్జిట్‌లు..!



హైదరాబాద్: రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కేంద్రంగా ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల వేళ ప్రయాణీకులకు కీలక సూచనలు చేస్తున్నారు. నిత్యం వేలాది మంది ప్రయాణీకులు సికింద్రాబాద్ నుంచి రాక పోకలు సాగిస్తూ ఉంటారు. సికింద్రా బాద్ స్టేషన్‌కు రూ.720 కోట్లకు పైగా నిధులు ఖర్చు చేస్తోంది. అమృత్‌భారత్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. ఈ సమయంలో సికింద్రాబాద్ స్టేషన్ రాకపోకల్లో కీలక మార్పులు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో నిర్మాణ పనుల్లో భాగంగా ప్రయాణి కులకు ఎదురవుతున్న ఇబ్బందు లను దృష్టిలో పెట్టుకొని దక్షిణ మధ్య రైల్వే పలు సూచనలు జారీ చేసింది. ఉత్తరం వైపు ఉన్న స్టేషన్ భవనం కూల్చివేత, కొత్త నిర్మాణం నేపథ్యంలో ప్రవేశ, ఎగ్జిట్ మార్గాలను ప్రకటించింది. ఇందులో భాగంగా ప్లాట్‌ఫామ్ నంబర్ 1పై గణేష్ ఆలయం పక్కన వద్ద కొత్త ప్రవేశద్వారం ఏర్పాటు చేశారు. టికెట్, విచారణ కౌంటర్లతో పాటు 750 మంది ప్రయాణికులకు సరిపోయేలా కొత్త వెయిటింగ్ హాల్ సౌకర్యం కల్పించారు. గేట్ నంబర్ 4 మూసివేసినందున స్వాతి హోటల్ ఎదురుగా వద్ద అదనపు ప్రవేశద్వారం ఏర్పాటు చేశారు.అదే విధంగా ప్లాట్‌ఫామ్ నంబర్ 10లో గేట్ నంబర్ 8 (బోయిగూడ వైపు) వద్ద టికెట్ కౌంటర్‌తో పాటు మరో కొత్త ప్రవేశం ద్వారం ఏర్పాటు చేశారు. స్టేషన్‌లో ఎంట్రీ/ఎగ్జిట్ మార్గాలు, ప్లాట్ ఫారా లను గుర్తించడానికి, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలపై సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. రైళ్లు వచ్చే ఫ్లాట్ ఫారాల వివరాలను ముందుగానే ప్లాట్‌ఫారమ్ 1, 10లో ప్రదర్శి స్తున్నారు. ప్రయాణికుల రద్దీని సమర్థవంతంగా నిర్వహించడా నికి అదనపు సిబ్బందిని నియమించారు. ఆధునికీకరణ కోసం పనులు జరుగుతున్న నేపథ్యంలో పురాతన కట్టడాలను అధికారులు కూల్చి వేస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్?కు ప్రధాన ఆకర్షణగా నిలిచే భవన నిర్మాణాన్ని కూల్చివేసి నూతన భవనాన్ని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నిర్మించనున్నారు.

# సీనియర్ సిటిజన్లకు టికెట్లపై రాయితీపై రైల్వే శాఖ క్లారిటీ..!




అమరావతి : దేశవ్యాప్తంగా ప్రయాణించే రైళ్లలో సీనియర్ సిటిజన్లకు టికెట్లపై గతంలో రైల్వే శాఖ రాయితీ ఇచ్చేది. కానీ కరోనా నేపథ్యంలో అన్ని రాయితీలను ఎత్తేసిన రైల్వేశాఖ దీన్ని కూడా తొలగించింది. అయితే తాజాగా మరోసారి దీన్ని పునరుద్ధరిస్తున్నట్లు భారీ ఎత్తున ప్రచారం జరుగుతోంది. దీంతో సీనియర్ సిటిజన్లు రైల్వేశాఖ ఉత్తర్వుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. సోషల్ మీడియాలోనూ రైల్వేశాఖ సీనియర్ సిటిజన్లకు మళ్లీ రాయితీ ఇవ్వబోతున్నట్లు పోస్టులు కనిపిస్తున్నా యి.దీనిపై రైల్వేశాఖ ఇవాళ క్లారిటీ ఇచ్చింది. సీనియర్ సిటిజన్లకు రాయితీని రైల్వేశాఖ పునరుద్ధరించబో తోందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించింది. భారతీయ రైల్వే సీనియర్ సిటిజన్లకు రైలు ఛార్జీలపై 50% రాయితీని పునరుద్ధరిస్తున్నట్లు ఓ మెసేజ్ అన్ని సోషల్ మీడియాలో వైరల్ అవుతోందని, దీనికి సంబంధించి, ఎలాంటి రాయితీలకు సంబంధించి అటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదని రైల్వేశాఖ తెలిపింది.మార్చి 2020లో తాము సీనియర్ సిటిజన్లకు రాయితీ ఉపసంహరించుకున్నప్పటి నుండి ఇప్పటివరకూ రైల్వేశాఖ విధానాల్లో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేసింది. ప్రయాణీకులు ఖచ్చితమైన సమాచారం కోసం భారతీయ రైల్వేలు, అధీకృత మీడియా ఛానెల్‌ల నుండి అధికారిక కమ్యూనికేషన్‌లపై మాత్రమే ఆధారపడాలని సూచిస్తోంది. సోషల్ మీడియాలో పోస్టులు చూసి రాయితీ పునరుద్ధరిస్తున్నట్లు నమ్మొద్దంటూ క్లారిటీ ఇచ్చేసింది.గతంలో కరోనా సందర్భంగా 2020లో రైల్వేశాఖ తమ రైళ్లలో అన్ని రాయితీలను తొలగించింది. అప్పట్లో కరోనా కారణంగా పలు రైళ్ల రాకపోకల్లో మార్పులు, బోగీల్లో మార్పులు, ఎక్స్ ప్రెస్, పాసింజర్ సర్వీసుల్లో మార్పులు జరిగాయి. దీంతో వృద్ధులతో పాటు విద్యార్థులకు, ఇతర వర్గాలకు ఇస్తున్న రాయితీలను అమలు చేయడం సాధ్యం కాలేదు.ఈ నేపథ్యంలో వాటిని తొలగించిన రైల్వేశాఖ తిరిగి ఇప్పటివరకూ పునరుద్దరించలేదు. కానీ గతంలో రాయితీలు పొందిన వారిలో మాత్రం ఆశ మాత్రం అలాగే ఉండిపోయింది.

# అయ్యప్ప హనుమాన్ భక్తులు చేసిన పాపమేంటి.. ఆ ముద్ర వేసిన డోంట్ కేర్: బండి సంజయ్



హైదరాబాద్: రంజాన్ భక్తులకు మాత్రమే డ్యూటీ మినహాయింపు ఇస్తారా.. అయ్యప్ప, భవానీ, మనుమాన్ భక్తులకు మినహాయింపు ఎందుకివ్వరు? అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఇవన్నీ ప్రశ్నిస్తుంటే మాపై మతతత్వ ముద్ర వేస్తారా? అంటూ నిలదీశారు. మంచిర్యాల పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ జాబితాలో ముస్లింలను కలిపితే బిల్లును ఆమోదించే ప్రసక్తే లేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. మతతత్వవాదులని ముద్ర వేసినా డోంట్ కేర్ అంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు.అయ్యప్ప, హనుమాన్ భక్తులు చేసిన పాపమేంటీ అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఈమేరకు.. మంచిర్యాలలో మంగళవారం (ఫిబ్రవరి 18న) రోజున నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో బండి సంజయ్ పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులందరికీ సాయంత్రం 4 గంటలలోపే విధులు ముగించుకుని వెళ్లిపోవచ్చని రేవంత్ రెడ్డి సర్కార్ వెసులుబాటు కల్పించిందని గుర్తు చేసిన బండి సంజయ్.. మరి అయ్యప్ప, హనుమాన్, భవానీ భక్తులు ఏం పాపం చేశారని ప్రశ్నించారు.అయ్యప్ప మాల వేసుకునే భక్తులు భిక్ష చేసేందుకు ఎన్ని ఇబ్బందులుంటాయో అందరికీ తెలుసని.. మధ్యాహ్నం భిక్ష చేయకుండా పస్తులుండి దీక్ష తీసుకునే పరిస్థితి అని బండి సంజయ్ వివరించారు. ఒకవేళ సమయానికి రాకుంటే సస్పెండ్ చేస్తారనే భయంతో డ్యూటీలకు వెళ్తారని తెలిపారు. భవానీ భక్తులు, హనుమాన్ భక్తులదీ కూడా అదే పరిస్థితి అని చెప్పుకొచ్చారు. కానీ రంజాన్ భక్తులకు మాత్రమే మినహాయింపు ఎట్లా ఇస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న హిందువులారా.. తన ప్రశ్నకు సమాధానం చెప్పండి అంటూ బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఇవన్నీ ప్రశ్నిస్తే మమ్ముల్ని మతతత్వ వాదులంటారా? అంటూ మండిపడ్డారు.అయితే.. ఈనెల 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం పట్టభద్రులు, ఉద్యోగ, ఉపాధ్యాయులంతా ఎదురు చూస్తున్నారని బండి సంజయ్ తెలిపారు. 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలుపు ఖాయమని ఏ సర్వే చూసినా స్పష్టం చేస్తున్నాయన్నారు. నరేంద్రమోదీ ప్రభుత్వంపై విశ్వాసం, భరోసా ప్రజలకు ఉందన్నారు. దీంతో పాటు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా బీజేపీ చేసిన పోరాటాల తోపాటు కాంగ్రెస్ అవినీతి, అరాచకాలు, మోసాలను చూసి ప్రజలంతా బీజేపీ పక్షాన నిలబడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు."మంచిర్యాలలో కొంత మంది దాదాగిరి చేస్తున్నరు. ఇంకెన్నాళ్లు... మహా అంటే 6 నెలల కంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉండే పరిస్థితి లేదు. అవినీతికి రాష్ట్ర ప్రభుత్వమే ప్రోత్సహిస్తోంది. సీఎం వ్యాఖ్యలే అది నిరూపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలోని టాప్ 5లో ఉన్న వాళ్ల దోపిడీ, అవినీతికి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. కమీషన్లకు కక్కుర్తి పడుతున్నారు. కానీ ఉద్యోగుల పీఆర్సీ అమలు చేయరు. డీఏలు ఇవ్వాలని అడిగితే పైసల్లేవంటున్నారు. ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్, గ్రాట్యుటీ పైసలు కూడా ఇయ్యకుండా సతాయిస్తున్నారు. ఆ డబ్బుల కోసం సచివాలయం చుట్టూ, మంత్రుల చుట్టూ తిరిగే దుస్థితి ఏర్పడింది. కానీ 15 శాతం కమీషన్లు ఇస్తే మాత్రం కాంట్రాక్టర్లకు అప్పటికప్పుడు బిల్లులు క్లియర్ చేస్తున్నారు." అంటూ కీలక ఆరోపణలు చేశారు."మరోవైపు.. మోదీ బీసీ కాదని ఆయన కులం గురించి అవాకులు పేలుతున్నారు. అసలు రాహుల్ ఖాన్ గాంధీ తండ్రి పేరు ఏంటీ..? ఫిరోజ్ ఖాన్ గాంధీ.. అసలు గాంధీ అని పేరు యాడ్ చేసుకుని గాంధీ పరువు తీస్తున్నారు. మహాత్మాగాంధీ ఆత్మ బాధపడుతోంది. ఫిరోజ్ ఖాన్ గాంధీ కొడుకు, మనవడు ఏమైతారు..? హిందువులైతే కానే కాదు.. అందులో డౌటే లేదు. అసలు కాంగ్రెస్ నేతలను అడుగుతున్నా.. మీరు హిందువులేనా..? మీలో హిందువు రక్తం ప్రవహిస్తుందా?" అంటూ నిలదీశారు."కాంగ్రెస్ ప్రభుత్వ దాదాగిరి మహా అంటే 5, 6 నెలలే. ఆ తరువాత మీ ప్రభుత్వం ఉంటదో, ఊడతదో మీకే తెల్వదు. ఆ తరువాత అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే. మేం అధికారంలోకి వస్తే అడ్డగోలుగా వ్యవహరించే వాళ్ల సంగతి చూస్తాం." అంటూ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# జనాభా పెరుగుదలలో ఢిల్లీని దాటేసిన హైదరాబాద్.. ఆ ముప్పు తప్పదిక! కారణం ఇదే..



హైదరాబాద్: హైదరాబాద్ మహా నగరంలో జనాభా నానాటికీ పెరిగిపోతుంది. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీని కూడా అధిగమించి ముందంజలో కొనసాగుతుంది. తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ - 2024 ప్రకారం నగరంలో చదరపు కిలోమీటరుకు 18,161 మంది జన సాంద్రత ఉన్నట్లు వెల్లడించింది. ఈ విషయంలో దేశ రాజధాని ఢిల్లీని హైదరాబాద్ అధిగమించినట్లు గణాంకాలు తెల్పుతున్నాయి. ఢిల్లీలో చదరపు కిలోమీటరుకు 11,313 మంది జనాభా నివసిస్తున్నారు. దీనిని బట్టి చూస్తే హైదరాబాద్‌లో జనాభా గణనీయంగా పెరుగుతున్నట్లు తెలుస్తుంది.ప్రపంచంలోనే అత్యంత జనసాంద్రత కలిగిన నగరం ఫిలిప్పీన్స్‌లోని మనీలా. మనీలాలో ఒక చదరపు కిలోమీటరుకి 43,079 మంది ప్రజలు నివసిస్తున్నారు. భారత్‌లో మాత్రం అధిక జనసాంద్రతలో ముందున్న నగరం ముంబై. ముంబై నగరం చదరపు కిలోమీటరుకు 28,508 మంది జనసాంద్రతతో అగ్రస్థానంలో ఉంది. వేగవంతమైన పట్టణీకరణ రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిది. ఇదే ప్రముఖ నగరాల్లో జనాభా విపరీతంగా పెరడానికి ప్రధాన కారణం. హైదరాబాద్ నగరం నానాటికీ వృద్ధి పథంలో పరుగులు తీస్తున్నప్పటికీ పెరుగుతున్న జనాభా.. మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, గృహనిర్మాణంపై పరిమితికి మించి ఒత్తిడిని కలిగిస్తుందని పట్టణ ప్రణాళికదారులు అంటున్నారు. హైదరాబాద్ నగరానికి ఎక్కువ మంది ఉపాధి నిమిత్తం తరలివస్తుండటం, వనరుల డిమాండ్ ఈ రెండూ మునుముందు రోజుల్లో పెను సవాళ్లను తీసుకురానుంది.హైదరాబాద్‌లో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగం, దాని సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యత కారణంగా పలువురు నిపుణులు, విద్యార్థులు, వ్యవస్థాపకులను అమితంగా ఆకర్షిస్తుందని నిపుణులు అంటున్నారు. హైదరాబాద్ జనాభా సాంద్రత పెరుగుతున్నప్పటికీ, తెలంగాణ మొత్తం మార్పును ఎదుర్కొంటోంది. అయితే 2011 %-% 2031 మధ్య జాతీయ జనాభాలో రాష్ట్ర వాటా 0.23 శాతం పాయింట్లు తగ్గుతుందని అంచనా. 2031 నాటికి తెలంగాణలో జనాభా తగ్గుదల గణనీయంగా తలెత్తే అవకాశం ఉంది. 39 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న యువ జనాభా తగ్గిపోతుంది. 40 ఏళ్లు ముఖ్యంగా 80 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో మాత్రం గణనీయమైన పెరుగుదల కనిపిస్తుంది. ఇది రాబోయే దశాబ్దాలలో రాష్ట్రం ఎదుర్కొనే యువ జనాభాకు తగ్గుదలకు సంకేతంగా నిపుణులు హెచ్చరిస్తున్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా 3.5 కోట్లు. ఇది 1,12,077 చదరపు కిలోమీటర్ల భౌగోళిక ప్రాంతాన్ని కలిగి ఉంది. చదరపు కిలోమీటరుకు 312 మంది జన సాంద్రత ఉంది. హైదరాబాద్ జనసాంద్రతతో నిండి ఉన్నప్పటికీ రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల జనసాంద్రత పరంగా ఎంతో వెనుకబడి ఉన్నాయి. చదరపు కిలోమీటర్‌కు సుమారు 300 మంది సాంద్రత కలిగిన 10 రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఉంది. జనాభా ఒత్తిడి ఎక్కువగా ఉన్న బీహార్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ చాలా వెనుక బడి ఉంది. 2031 నాటికి రాష్ట్ర జనాబా 3.92 కోట్లకు చేరుకుంటుందని అంచనా. ఇది జాతీయ జనాభాలో రాష్ట్ర వాటా స్వల్ప తగ్గుదలను సూచిస్తుంది. ముఖ్యంగా ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న జనాభాలో అత్యంత తగ్గుదల ఉంటుంది. 2021 - 2031 మధ్య 25 శాతం తగ్గుదల ఉంటుందని అంచనా. అదే సమయంలో 60 ఏళ్లు పైబడిన వారి జనాభా 60 శాతానికిపైగా పెరుగుతుందని అంచనా.జనాభా డైనమిక్స్‌లో ఈ మార్పులు ముఖ్యంగా నిధులు, గ్రాంట్ల విషయానికి వస్తే గణనీయమైన ఆర్థిక, రాజకీయ పరిణామాలకు దారి తీస్తుంది. యువ జనాభా తగ్గుతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు యువత అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించే వివిధ వనరులను కోల్పోయే అవకాశం ఉందని రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల నిర్వహించిన కుల సర్వేలో రాష్ట్ర జనాభా 3.5 కోట్లుగా నమోదైంది. దాదాపు 16 లక్షల మంది ఈ సర్వేలో పాల్గొనలేదు. తెలంగాణ జనాభా వస్తున్న ఆ మార్పులు యువత, వృద్ధుల జనాభా అవసరాలను తీర్చడంతో పాటు, వృద్ధి, స్థిరత్వాన్ని సమతుల్యం చేసే సవాళ్లను మునుముందు ఎదుర్కొంటుందని నిపుణులు భావిస్తున్నారు.

# వైసీపీలో పూడి శ్రీహరికి ప్రమోషన్- కీలక బాధ్యతలు అప్పగించిన జగన్



అమరావతి : గత ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తరువాత డీలా పడ్డ పార్టీ, క్యాడర్‌ను క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడంపై దృష్టి సారించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ అగ్ర నాయకత్వం. ఇందులో భాగంగా ఇప్పటికే పలు నియోజకవర్గాలకు కొత్త ఇన్‌ఛార్జీలను నియమించింది. ఈ ప్రక్రియ మరింత ఊపందుకుంది.కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సంకీర్ణ కూటమి.. వన్ నేషన్- వన్ ఎలక్షన్ కాన్సెప్ట్‌ను తెర మీదికి తీసుకొచ్చిన నేపథ్యంలో దేశంలో జమిలి ఎన్నికలు జరగొచ్చంటూ వార్తలు వస్తోన్న నేపథ్యంలో ఇప్పటినుంచే పార్టీ బలోపేతంపై వైఎస్ జగన్ దృష్టి సారించారు.ఇప్పటికే రీజినల్ కోఆర్డినేటర్లను అపాయింట్ చేశారు. పార్టీ సీనియర్ నేతలకు ఆ బాధ్యతలను అప్పగించారు. భారీగా మార్పులు చేర్పులకు శ్రీకారం చుట్టారు. ఎన్నికలకు ముందు ఈ హోదాలో పని చేసిన వాళ్లలో కొందరిని కొనసాగించినప్పటికీ- వాళ్లు పర్యవేక్షించిన ప్రాంతాలు మారాయి.ఈ మార్పులు చేర్పులను మరింత వేగవంతం చేశారు జగన్. ఇప్పటికే పలువురు నాయకులకు రాష్ట్రస్థాయి పదవులు ఖరారు చేశారు. జిల్లాలకు అధ్యక్షులనూ నియమించారు. ప్రధాన కార్యదర్శులు, అధికార ప్రతినిధుల నియామకాలు కొనసాగుతున్నాయి. బూత్ స్థాయి వరకు కమిటీల నియామకంపై కసరత్తు పూర్తవుతోంది.పార్టీపరంగా ఇప్పుడు తాజాగా మరో రెండు పదవులను భర్తీ చేశారు జగన్. ఈ క్రమంలో- పార్టీ సీనియర్ నాయకుడు పూడి శ్రీహరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులు అయ్యారు. ప్రధాన కార్యదర్శి హోదాలో మీడియా బాధ్యతలను పర్యవేక్షిస్తారు. ఇదివరకు వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో ముఖ్య ప్రజా సంబంధాల అధికారిగా (సీపీఆర్ఓ)గా పని చేసిన అనుభవం ఉందాయనకు.వృత్తిరీత్యా జర్నలిస్ట్. వివిధ మీడియా సంస్థల్లో సుదీర్ఘకాలం పాటు పని చేశారు. చీఫ్ న్యూస్ కోఆర్డినేటర్, కాలమిస్ట్, న్యూస్ ప్రజెంటర్‌గా గుర్తింపు ఉంది. గతంలో వైఎస్ జగన్ నిర్వహించిన ప్రజా సంకల్ప పాదయాత్రపై అడుగడుగునా అంతరంగం పేరుతో పుస్తకాన్ని సైతం రాశారు. ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గానికి చెందిన కేవీ రమణారెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా అపాయింట్ అయ్యారు.

# ఈ గ్రామంలో మగవారికి పెళ్లి కావడం లేదు.. ఎందుకో తెలుసా..?



అమరావతి :ఇరకం దీవి,ఆంధ్రా తమిళనాడు సరిహద్దుల్లో ఉంటుంది ఈ చిన్న దీవి. ఇక్కడ నివసించే వారంతా మత్స్యకార కుటుంబాల వారే. చేపల వేటే వీరి ప్రధాన జీవనాధారం.ఈ దీవికి చేరుకోవాలంటే ఉన్న ఏకైక మార్గం నీటి మీద ప్రయాణమే. అటు ఇటు వెళ్లాలన్న ఇటు నుంచి అటు వెళ్లాలన్న నీటి మీద ప్రయాణం చెయ్యాల్సిందే .ఈ దీవి చుట్టూ పులికాట్ సరస్సు విస్తరించి ఉంటుంది. మరో వైపు బంగాళాఖాతం బ్యాక్ వాటర్ ఉంటుంది అతి చిన్న ఈ దీవి విస్తీర్ణం 1600 ఎకరాలు .ఇరకం దీవికి బ్రిడ్జి నిర్మించాలన్న స్థానికుల డిమాండ్ నేటికీ నెరవేరలేదు.

**బ్రిడ్జి నిర్మాణంకు ఎన్నో అర్జీలు**

ఇక్కడి జనాభా 2000 లోపే ,నేదురుమల్లి జనార్దన్ రెడ్డి ముఖ్యమంత్రి గ ఉన్న సమయంలో దీవి వాసులు ఆయనను కలిసి బ్రిడ్జి నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు ,అప్పటి నుంచి ఇప్పటి వరకు బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదన అలాగే ఉండి పోయింది ఎన్ని ప్రభుత్వాలు మారినా బ్రిడ్జి నిర్మించేందుకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు .వేనాడు దగ్గర నుంచి ఒక 300 మీటర్ల మేర బ్రిడ్జి నిర్మిస్తే తమ కష్టాలు తీరుతాయంటున్నారు గ్రామస్తులు.స్థానిక ఎమ్మెల్యేలు ఎవరూ పెద్దగా శ్రద్ధ తీసుకోకపోవడమే బ్రిడ్జి నిర్మాణం ఆలశ్యం అవడానికి ఒక కారణమని అన్నారు ఇరకం దీవి మాజీ సర్పంచ్ శేఖర్.తమ పిల్లలు చదువుకోవడానికి వెళ్లాలన్నా తిరిగి రావాలన్నా గంట సేపు పడవ పై ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయాల్సివస్తుంద న్నారు.పిల్లలు తిరిగి ఇంటికి వచ్చే వరకు తమకు ఎదురుచూపులే అన్నారు .ఈ దీవిని టూరిజం స్పాట్‌గా డెవెలప్ చేస్తే ఇక్కడ భూమికి మంచి ధర వస్తుందనే ఉద్దేశంతో కొంతమంది కోటీశ్వరులు ఇక్కడ భూములు కొనుగోలు చేశారన్నారుఇక ఉద్యోగాల నిమిత్తం చాలా మంది యువకులు దీవిని విడిచి వెళ్లిపోయారు. వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు కనీసం సెలవు రోజుల్లో కూడా సొంత ఊరికి వచ్చేందుకు ఆసక్తి చూపడం లేదు. రాను పోను రెండు గంటల పాటు పడవ ప్రయాణం చేయాల్సి రావడంతో ఊరు వచ్చేందుకు కూడా ఆసక్తి చూపడం లేదు.మరో విషయం ఏంటంటే ఈ దీవిలో చాలా మంది అబ్బాయిలకు పెళ్లిళ్లు కావడం లేదు, ఎందుకో తెలుసా?ఇక్కడ అమ్మాయిని ఇస్తే వాళ్లు గర్భం దాల్చిన సమయంలో హాస్పిటల్‌కి వెళ్లాలన్నా కూడా పడవ ప్రయాణం చాలా ఇబ్బందిగా ఉంటోంది.అనేక సార్లు నెలలు నిండిన గర్భిణీ స్త్రీలు హాస్పిటల్‌కు వెళ్తూ పడవ లోనే ప్రసవించారు.మరి కొన్ని సందర్భాల్లో చనిపోయారు కూడా.దీంతో ఆడపిల్లను ఈ ఊరి అబ్బాయిలకు ఇవ్వాలంటే ఆడపిల్ల తల్లిదండ్రులు భయపడుతున్నారు.పెళ్లి కావాలంటే ఊరు వదిలి వస్తేనే పిల్లను ఇస్తాం అంటూ ఆడపిల్ల తరపు వారు షరతులు పెట్టడం విశేషం.ఊరు వదిలి రావడం ఇష్టం లేని చాలా మంది అబ్బాయిలు బ్రహ్మచారులు గానే మిగిలిపో తున్నారు.ఇంకో ఐదారు సంవత్సరాల్లో ఊరిని ఖాళీ చేసి వెళ్లిపోవడానికి సిద్ధమయ్యారు గ్రామస్థులు. ఇప్పటికే కొన్ని కుటుంబాలు వెళ్లిపోయాయని మిగిలిన వారు కూడా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్తున్నారు ఓ మాజీ ఎంపీటీసీ .ప్రకృతి నిలయం గా ఉన్న ఇరకం దీవిలో ప్రజలు పడుతున్న కష్టాలు ,వీరి ఆవేదనను ప్రభుత్వాలు అర్థం చేసుకొని బ్రిడ్జి నిర్మాణానికి అడుగులు వేస్తాయేమో చూద్దాం

# Will Maha Kumbh Be Extended In 2025? Here's What Prayagraj DM Says



Prayagraj District Magistrate (DM) Ravindra Mandar on Tuesday categorically denied rumours circulating on social media regarding an extension of the Maha Kumbh Mela due to heavy crowds. Dismissing these claims, he clarified that the schedule of the event is determined based on religious "muhurats" (auspicious timings) and remains unchanged.The Maha Kumbh will conclude on February 26, under its pre-decided schedule, Mandar said.Will Maha Kumbh Be Extended In 2025 Here s What Prayagraj DM Says "According to (Uttar Pradesh) Chief Minister Yogi Adityanath's instructions, the administration is ensuring a smooth travel and other arrangements for all the devotees. There is no proposal from the government or the district administration to extend the mela dates. Pilgrims should not pay heed to such misinformation," he said.The DM asserted that all necessary arrangements are in place for the remaining days of the Maha Kumbh to facilitate hassle-free bathing at the Triveni Sangam.The administration is also focused on traffic management to maintain a balance between the movement of devotees and normal life in Prayagraj, he said.Regarding claims of railway station closures, the DM clarified that no station has been shut down without prior notice."The closure of the Prayag Sangam station at Daraganj on peak days is a routine practice, as it is located near the mela site. This is done to prevent overcrowding. However, all other railway stations are fully operational and passengers are travelling smoothly," he said.The DM also informed that no student has so far missed their board exams due to the mela."We had earlier advised students and parents to reach the exam centres well in advance, and everyone has followed those instructions. Besides, the CBSE and ICSE boards have decided to provide an extra opportunity to those students who may miss their exams due to unavoidable circumstances," he said.The administration has requested devotees and residents to rely only on official sources for information.

# Rahul Gandhi Seeking To Undermine Centre's Constitutional Mandate Through 'Malicious' Judicial Activism: BJP



The BJP on Tuesday dismissed Rahul Gandhi's criticism of the appointment of the chief election commissioner and an election commissioner as "politically motivated" and accused him of undermining an elected government's constitutional mandate through "malicious" judicial activism.The BJP's reaction came after the Congress leader said it was "disrespectful" and "discourteous" for the prime minister and home minister to have made a midnight decision to select the new CEC when the process of selection is being challenged in the Supreme Court.The government has announced the appointment of Gyanesh Kumar as the new CEC and named IAS officer Vivek Joshi as an election commissioner.In the Monday meeting of the panel, which includes the PM, HM and the Leader of Opposition in Lok Sabha, Gandhi had presented a dissent note.Hitting back, BJP's IT department head Amit Malviya said Gandhi's dissent on the appointment of the chief election commissioner (CEC) is not just politically motivated but also lacks merit.He said on X, "It is an attempt to undermine the constitutional mandate of the elected government through malicious judicial activism. Additionally, it conveniently misreads and misinterprets the Supreme Court's judgment on the CEC's appointment."He noted that a five-judge Constitution bench had revised the process for appointing members of the Election Commission of India (ECI) in 2023, ruling that the President should appoint the CEC and election commissioners based on the recommendation of a committee comprising the PM, LoP in Lok Sabha and the Chief Justice of India.However, the court clarified that this arrangement would remain in place only until Parliament enacted a law establishing a permanent mechanism, he added.To determine the original intent of the Constitution's framers, Malviya said the court had analysed the 1949 Constituent Assembly debates and noted that it the appointment process was left to Parliament's discretion.He said the President appointed the CEC and election commissioners solely on the prime minister's recommendation before the ruling. Malviya said,"Thus, the current appointment process is more structured, transparent, and inclusive, involving multiple stakeholders, including the Leader of the Opposition".The new law that governs the appointment process puts in place a search committee led by the law minister and two senior bureaucrats that shortlists five candidates.This list is then sent to a selection committee comprising the prime minister, the Leader of the Opposition, and a Union Cabinet Minister (in this case, the Home Minister), he added.Attacking the Congr ess, he said the party and the Gandhis, in particular, should be the last to sermonise on the appointment of the CEC, given their record of "abusing the office, appointing pliant candidates, and later doling out political appointments to incumbents as a reward for their services after stepping down".He shared a list of several former CECs who were later given different positions or honoured with Padma awards by the then government.Gandhi claimed that the Modi government violated the Supreme Court order by removing the chief justice of India from the committee. He said the government has exacerbated the concerns of hundreds of millions of voters over the integrity of our electoral process.

# Delhi Next Chief Minister: Wait For New CM To End Today; PM, Ministers, Celebrities To Attend Feb 20 Oath



Delhi's wait for its new chief minister after the assembly polls will end on Wednesday, when the BJP Legislature Party is slated to choose the Leader of the House, even as preparations for the February 20 oath-taking ceremony are in full swing at the historic Ramlila Ground here.Party leaders said the chief minister and the entire Cabinet will take oath at a grand ceremony attended by Prime Minister Narendra Modi, Union minister and other dignitaries.A huge crowd is expected at the event and around 40 celebrities have been invited, sources said, adding the ceremony would be held around noon rather than 4.30 pm, as was communicated by party leaders earlier.BJP MP Yogender Chandolia said preparations for the ceremony are in full swing at the Ramlila Ground."Around 50,000 people, including party workers, RWA, sections of society and saints, will be invited. It will be a grand event in which Prime Minister Narendra Modi and his Cabinet ministers will be present. It will last around 25-30 minutes," the Northwest Delhi MP said.They will celebrate the occasion across Delhi with drumbeats and make people feel the change has now started, he said.He said the Ramleela Ground was chosen as the venue for the ceremony as people from various walks of life want to be part of the event and the space at the Raj Niwas could not have accommodated them all.The newly-elected BJP legislature party will meet at the party's Delhi unit office to elect the Leader of the House in the Delhi Assembly on Wednesday. The meeting is expected to be held in the evening, party leaders said.The chief ministers of some BJP-ruled states, including Gujarat, may skip the oath-taking ceremony because of their preoccupation with presentation of budget in those states.The Ramleela Ground and surrounding areas, including roads, pavements and medians, were cleaned and freshly painted.Party leaders said around one lakh people are expected to throng the whole area as there was a lot of enthusiasm among residents over the BJP forming its government in Delhi after more than 26 years, party leaders said.The party ended the 10 year-rule of the Aam Aadmi Party in Delhi by winning 48 of the 70 Assembly seats in the February 5 polls.The venue will have three stages with dignitaries, including the prime minister, Delhi LG V K Saxena, BJP President J P Nadda, the new chief minister and members of his or her Cabinet seated at the central stage.It will be flanked by the two stages on which other dignitaries, including Union ministers, politicians, chief ministers of other states will be seated.Officials said that as per protocol, outgoing Delhi chief minister Atishi and her predecessor and three time chief minister Arvind Kejriwal will also be invited to the oath ceremony.The names doing the rounds for the new chief minister include Parvesh Verma, who defeated Kejriwal; former Delhi BJP presidents Vijender Gupta and Satish Upadhyay; and other leaders such as Pawan Sharma, Ashish Sood, Rekha Gupta, and Shikha Rai.The names of Ravinder Indraj Singh, the MLA from Bawana (SC) seat, and Kailash Gangwal, who won the Madipur (SC) seat for the BJP for the first time, are also being discussed.Many within the party believe that the BJP leadership could choose a "dark horse" as Delhi's next chief minister, a strategy the party opted for in Rajasthan, Haryana, Madhya Pradesh, Odisha, and Chhattisgarh.Earlier the day, BJP leaders Tarun Chugh and Vinod Tavde, in-charge of the swearing-in ceremony, and Delhi BJP president Virendra Sachdeva took stock of the preparations at the Ramlila Ground, not very far from the New Delhi Railway Station.Chugh told reporters that the people of Delhi have blessed the BJP and Prime Minister Modi with a historic mandate, and they are eager to be part of the ceremony.It will be a historic event on February 20. Every section of society is excited and want to be part of the programme, he said.

# Thalapathy Vijay's Schools In Chennai Follow 3-Language Policy: Annamalai Slams Actor's 'Hypocrisy'

Tamil Nadu BJP chief K Annamalai has attacked actor-turned-politician Vijay over his stand on the three-language policy.Days ago, Vijay criticised the Centre claiming that "enforcing the three-language policy is nothing but an attempt to strip states of their autonomy."Thalapathy Vijay s Schools In Chennai Follow 3-Language Policy Annamalai Slams Actor s HypocrisyHowever, Annamalai has now accused the ruling DMK of hypocrisy over its standing on teaching the Hindi language in schools as the schools run by its leaders have adopted the three-language policy. He then questioned Vijay's stand asking him why his English-medium CBSE school located in Padur near Chennai is teaching Hindi, contradicting his political position.
What Annamalai Said?
He said, "TVK chief Vijay runs a CBSE school in Padur. It is called Vijay Vidyashram. See the name, C Joseph Vijay. Who is this C Joseph Vijay? His land has been leased for 35 years from 2017 to 2052 to a trust. The trust is registered under the name of SA Chandrasekhar and the school run by this trust is Vijay Vidyashram. What do some political leaders think - they run CBSE schools and Hindi is taught in these schools, and their own children learn French. Anbil Mahesh Poyyamozhi's son is studying French. What do these politicians think when they say government school students should only study 2



languages - be it TVK leader Vijay or Seeman or TN's Education Minister Anbil Mahesh? I am not delving into the DMK family-run Sunshine school."Students are required to study English as their primary language in CBSE schools across Tamil Nadu. For the second language, they can choose from Hindi, French, German, or any other regional language available in the state, the report added.Most CBSE schools in Chennai offer Tamil, Hindi, or French as second-language options. Additionally, students must study a third language until Class 8, which is typically Hindi. After Class 8, they continue with only two languages. If Tamil is chosen as the second language from Classes 6 to 8, it remains the second language in Classes 9 and 10. The same rule applies if Hindi is selected as the second language.The report claims that the land is in the name of Joseph Vijay in the Sale Deed. The actor-turned-politician has leased the 10,724-square-meter property to the school.

# Pod Taxis In Maharashtra Soon: Connecting Mira-Bhayandar And Thane-Ghodbunder



..The state government is planning a new pod taxi system to connect Mira-Bhayandar with Thane-Ghodbunder, according to a Hindustan Times (HT) report. This project aims to reduce urban traffic and improve connectivity to railway and metro stations, even as the current pod taxi plan for the Bandra-Kurla Complex progresses slowly.On Tuesday, state transport minister Pratap Sarnaik confirmed the new route after returning from Vadodara, where the pod cars are being developed. He was joined by the transport commissioner and other senior officials during his visit to the Futran Experience Centre at Nutran EV Mobility in the Special Economic Zone in Wagodiya.The Futran project aligns with the Make in India initiative, boasting that 70 per cent of its components are made locally, with plans to increase this to 85 per cent by 2028. This approach aims to provide cost-effective production and low maintenance, making it a sustainable option for urban transport in India.Minister Sarnaik stated, "This pod car will help solve congestion problems in Maharashtra using the state-of-the-art technology of the Futran system. We are focusing on Mira-Bhayandar Road to evaluate its potential deployment." The Futran system operates continuously, providing a solution to urban traffic congestion.Sources in the delegation noted that the pod taxi system could easily integrate with the existing metro network, enhancing access to metro stations and easing congestion in densely populated areas. The system is expected to improve the usage of metro rail services in Mumbai and the Mumbai Metropolitan Region (MMR).The pod cars feature a small turning radius and compact station designs, which can be installed along existing roads. Each pod car accommodates up to 20 passengers and operates at speeds of 60-70 kilometres per hour, powered by electric motors and battery systems. They are designed to run 24 hours a day and include safety features like an onboard collision avoidance system and a 25-metre following distance.The pod car tracks and stations will be elevated six metres above the road and require only four to six small pillars, allowing for efficient use of space. The high-capacity system can transport over 15,000 passengers in one direction every hour.In addition to the new project, the Mumbai Metropolitan Region Development Authority (MMRDA) has appointed M/s Sai Green Mobility Private Limited from Hyderabad as the Concessionaire for the pod taxi service in Bandra-Kurla Comp lex. An official from MMRDA confirmed that the agreement was signed on October 9, 2024, and the company has one year to secure the necessary approvals for the project's implementation.

# Why Are We Giving USD 21 Million To India? Donald Trump On Cancelling Voter Turnout Fund



US
President Donald Trump on Wednesday defended his move to cancel USD 21 million fund marked for 'Voter Turnout in India'.Why US Cancelling The Fund?Claiming India is a growing economy with high taxation rates, the country does not need such financial support, Trump said after signing executive orders at Mar-a-Lago on Tuesday.Why Are We Giving USD 21 Million To India US President Donald Trump On Cancelling Voter Turnout Fund"Why are we giving USD 21 million to India? They have a lot more money. They are one of the highest taxing countries in the world in terms of us; we can hardly get in there because their tariffs are so high. I have a lot of respect for India and their Prime Minister, but giving USD 21 million for voter turnout?" ANI quoted Trump as saying.His statement comes after DOGE relased a list of cancelled US taxpayer-funded initiatives with a mention of USD 21 million earmarked for "voter turnout in India."
DOGE (Department of Government Efficiency) is an initiative of the second Trump administration led by Elon Musk.It is a temporary contracted organization under the United States DOGE Service (formerly the United States Digital Service) which is been formed with an aim of eliminating wasteful spending."US taxpayer dollars were going to be spent on the following items, all of which have been cancelled," the Musk-led department announced on February 16.BJP ReactionMeanwhile, BJP's Amit Malviya took to his X to react to the announcement. "$21M for voter turnout? This definitely is external interference in India's electoral process. Who gains from this? Not the ruling party for sure!" his post read.
"Mozambique voluntary medical male circumcision" is the other funding which has been cancelled by the US department which will save USD 10 million to the government."USD 486M to the 'Consortium for Elections and Political Process Strengthening,' including USD 22M for an 'inclusive and participatory political process' in Moldova and USD 21M for voter turnout in India," DOGE added.In addition to it, a USD 29 million intended for "strengthening the political landscape in Bangladesh" and a USD 39 million for "fiscal federalism" and "biodiversity conservation" in Nepal was also cancelled. Also, USD 1.5 million for "voter confidence" in Liberia, USD 14 million for "social cohesion" in Mali, USD 2.5 million for "inclusive democracies in Southern Africa," and USD 47 million for "improving learning outcomes in Asia" were also cancelled by DOGE.

# KIIT Student Suicide: Justice for Prakriti Trends As Boyfriend's Audio Clip Exposes Abuse And Harassment

A tragic incident at Kalinga Institute of Industrial Technology (KIIT) in Bhubaneswar has sent shockwaves through India and Nepal. Prakriti Lamsal, a 20-year-old third-year B.Tech student from Nepal, was found dead in her hostel room on February 16, allegedly driven to suicide due to harassment and blackmail.
KIIT Student Suicide
Alarming revelations have emerged through an audio clip, in which fellow student also ex-boyfriend Advik Srivastava can allegedly be heard blackmailing Prakriti and using offensive language while she repeatedly apologised. The leak has sparked widespread outrage, leading to student protests, diplomatic concerns, and renewed scrutiny of the university's handling of harassment complaints. However, OneIndia could not independently verify the clip.
Repeated Complaints Ignored?
Reports indicate that Lamsal had approached KIIT's International Relations Office (IRO) multiple times,



raising concerns about Srivastava's harassment. However, the university reportedly responded with only counseling and a warning. Her cousin, Siddhant Sigdel, revealed that she was being blackmailed, and the now-viral audio recording has intensified public anger, putting KIIT under severe criticism.Following Prakriti Lamsal's death, over 500 Nepali students at KIIT staged protests, blocking roads and demanding justice. In a controversial move, the university ordered all Nepali students to vacate the campus, a decision widely condemned as retaliatory and racially insensitive. The Nepalese government intervened, with Prime Minister K.P. Sharma Oli dispatching embassy officials to Bhubanes war.Under mounting diplomatic pressure, KIIT retracted its eviction order, allowing students to return to their hostels. The Odisha government also stepped in, assuring a thorough investigation and safety measures for international students.Bhubaneswar police detained Srivastava as he allegedly attempted to flee the city. He has been arrested under Section 108 of the Bharatiya Nyaya Sanhita (BNS) for abetment of suicide. Investigators have seized Lamsal's mobile phone and laptop for forensic analysis, hoping to gather further evidence.The case has triggered widespread protests and diplomatic responses, with the Nepalese Embassy urging KIIT to ensure the safety of its Nepali students. Meanwhile, social media is flooded with demands for justice, with hashtags like #JusticeForPrakriti and #PunishAdvik gaining traction.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM










## కుల్దీప్ యాదవ్ ఔట్.. షమీ డౌట్! బంగ్లాదేశ్‌తో ఆడే భారత తుది జట్టు ఇదే!



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి రంగం సిద్దమైంది. మరికొద్ది గంటల్లో పాకిస్థాన్ వేదికగా ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. భారత్ మ్యాచ్‌లు మాత్రం దుబాయ్ వేదికగా జరగనున్నాయి. గురువారం బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌తో టీమిండియా తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. అయితే ఈ టోర్నీకి స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా దూరమవ్వడం టీమిండియాకు సమస్యగా మారింది.అతని గైర్హాజరీలో టీమిండియా పేస్ విభాగం బలహీనంగా కనిపిస్తోంది. హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్‌లకు వన్డేల్లో పెద్దగా అనుభవం లేకపోవడం.. మహమ్మద్ షమీ గాయం నుంచి కోలుకుని ఇటీవలే రీఎంట్రీ ఇవ్వడంతో పేస్ విభాగంపై సందేహాలు నెలకొన్నాయి. క్రికెట్ విశ్లేషకులంతా బుమ్రా లేకపోవడం టీమిండియాకు లోటేనని చెబుతున్నారు. కానీ టీమిండియా స్పిన్ విభాగం బలంగా ఉంది. దుబాయ్ పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటే టీమిండియాకు అడ్వాంటేజ్‌గా మారనుంది.

**డ్యూ కీ రోల్..**

టీమిండియా తుది జట్టు ఎంపిక విషయంలో అనేక విషయాలను పరిగణలోకి తీసుకోనున్నారు. డ్యూ కూడా కీలక పాత్ర పోషించనుంది. ముందుగా బౌలింగ్ చేస్తే స్పిన్నర్ల ప్రభావం అంతంత మాత్రంగానే ఉండనుంది. అప్పుడు భారత్ ఎక్స్‌ట్రా పేసర్‌తో బరిలోకి దిగవచ్చు. బ్యాటింగ్ ఆర్డర్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. కానీ కండిషన్స్‌కు తగ్గట్లు బౌలింగ్ విభాగంలో మార్పులు చేయనున్నారు.

**కుల్దీప్ యాదవ్ ఔట్..**

మహమ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్ పేస్ బాధ్యతలు పంచుకోనుండగా.. రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ స్పిన్ ఆల్‌రౌండర్లుగా బరిలోకి దిగనున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ మధ్య పోటీ నెలకొంది. అనుభవానికి ప్రాధాన్యం ఇస్తే కుల్దీప్ యాదవ్ బరిలోకి దిగుతాడు. విభిన్నంగా ప్రయత్నించాలనుకుంటే వరుణ్ చక్రవర్తికి అవకాశం దక్కుతుంది. తొలి వన్డేలో వరుణ్ చక్రవర్తికే ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. షమీ స్థానంలో హర్షిత్ రాణాను ఆడించే అవకాశాలు కూడా ఉన్నాయి.

**ఆ నలుగురికి నిరాశే..**

బ్యాటింగ్ విభాగంలో రోహిత్, శుభ్‌మన్ గిల్ ఓపెనింగ్ చేయనుండగా.. విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ మిడిలార్డర్‌లో ఆడనున్నారు. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్ బరిలోకి దిగనున్నాడు. హార్దిక్ పాండ్యా పేస్ ఆల్‌రౌండర్‌గా ఆడనున్నాడు. ఇంగ్లండ్‌తో చివరి వన్డే ఆడిన వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్‌లు.. ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభ మ్యాచ్‌కు దూరం కానున్నారు. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్‌కు అవకాశాలు ఇస్తుండటంతో రిషభ్ పంత్‌కు చోటే లేకుండా పోయింది. అతను కూడా బెంచ్‌కే పరిమితం కానున్నాడు.

**బంగ్లాదేశ్‌తో భారత తుది జట్టు(అంచనా)**

రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్(వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్(కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి/కుల్దీప్ యాదవ్, మహమ్మద్ షమీ/హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్

## హ్యారీస్ రౌఫ్ ఇన్.. రచిన్ రవీంద్ర డౌట్! ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్ ఆడే తుది జట్లు ఇవే!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి రంగం సిద్దమైంది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో పాకిస్థాన్ ఈ మినీ ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తుండగా.. మరికొద్ది గంటల్లో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. కరాచీ వేదికగా బుధవారం) జరిగే తొలి మ్యాచ్‌లో ఆతిథ్య పాకిస్థాన్, న్యూజిలాండ్ తలపడనున్నాయి. మధ్యాహ్నం 2.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. పాక్ గడ్డపై ముక్కోణపు సిరీస్ గెలిచి న్యూజిలాండ్ మంచి జోష్‌లో ఉంది. ఈ సిరీస్‌లో పాకిస్థాన్‌తో రెండు సార్లు తలపడిన కివీస్ రెండింటికి రెండు మ్యాచ్‌లు గెలిచింది.అదే జోరులో ఛాంపియన్స్ ట్రోఫీ 2025లోనూ పాక్‌ను ఓడించి శుభారంభం చేయాలనే పట్టుదలతో ఉంది. మరోవైపు ముక్కోణపు సిరీస్ వైఫల్యంతో తమ తప్పిదాలపై ఫోకస్ పెట్టిన పాకిస్థాన్ విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. దాదాపు 29 ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నీకి తమ దేశం ఆతిథ్యం ఇస్తుండటంతో ఎలాగైన శు భారంభం చేయాలని పాకిస్థాన్ భావిస్తోంది.

హ్యారీస్ రౌఫ్ రీఎంట్రీ..

గాయంతో ముక్కోణపు సిరీస్‌కు దూరంగా ఉన్న హ్యారీస్ రౌఫ్ జట్టులోకి రావడం పాకిస్థాన్‌కు కలిసొచ్చే అంశం. ఇప్పటికే నెట్స్‌లో ముమ్మరంగా బౌలింగ్ చేసిన అతను తొలి మ్యాచ్ ఆడనున్నాడు. పాకిస్థాన్ ముగ్గురు పేసర్లతో పాటు ఇద్దరు స్పిన్నర్ల కాంబినేషన్‌తో బరిలోకి దిగనుంది. ఓపెనర్లుగా ఫకార్ జమాన్, బాబర్ ఆజామ్ ఆడనుండగా.. సౌద్ షకీల్, మహమ్మద్ రిజ్వాన్, సల్మాన్ అఘా, తయ్యబ్ తాహిర్ మిడిలార్డర్‌లో ఆడనున్నారు.స్పిన్ ఆల్‌రౌండర్ కుష్దిల్ షా ఆడనుండగా.. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా అబ్రర్ అహ్మద్ బరిలోకి దిగనున్నాడు. షాహిన్ షా అఫ్రిది, నసీమ్ షా, హ్యారీస్ రౌఫ్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు. అబ్రర్ అహ్మద్, కుష్దిల్ షాలకు తోడుగా అబ్రర్ అహ్మద్ కూడా బౌలింగ్ చేయనున్నాడు.

## ముద్దుగుమ్మ కెరీర్ ఖతం అయినట్లేనా...?

శ్రీలంక నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ హిందీ రియాల్టీ షో ద్వారా ప్రేక్షకులకు పరిచయం అయింది. శ్రీలంకలో టెలివిజన్ రిపోర్టర్‌గా పని చేసిన జాక్వెలిన్ తక్కువ సమయంలోనే బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. అక్కడ స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచిన జాక్వెలిన్ ఫెర్నాండెజ్ తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాల్లో నటించింది. కానీ ఈ మధ్య కాలంలో ఈ అమ్మడి సినిమాల జోరు తగ్గింది. ముఖ్యంగా ఈమెకు వరుస ఫ్లాప్స్ పడటంతో పాటు, కేసులు చుట్టు ముట్టడంతో కెరీర్ పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. జాక్వెలిన్ కెరీర్ ఖతమేనా అనే చర్చ ప్రారంభం అయింది.ఈ మధ్య కాలంలో జాక్వెలిన్ ఎక్కువగా సోషల్ మీడియాలో కనిపిస్తుంది. సినిమాల్లో అడపా దడపా సినిమాలు చేసినా అవి ప్రత్యేక పాత్రలు, ప్రత్యేక పాటలు మాత్రమే. దాంతో ఆమె



కెరీర్‌లో తిరిగి పుంజుకుంటుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతుంది. గత ఏడాదిలో ఈమె చేసిన సినిమాలు తక్కువే ఉన్నాయి. అవి కూడా ఈమెకి పెద్దగా ఆఫర్లు తెచ్చి పెట్టే పరిస్థితి లేదు. ఆ కారణంగానే జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఈ ఏడాదిలో చేసే సినిమాలు ఎన్ని, ఆమెకు దక్కే సక్సెస్‌లు ఎన్ని అనే విషయంలో సందిగ్ధం నెలకొంది. సాధారణంగా ఒక హీరోయిన్ వరుసగా ఫెయిల్యూర్స్‌ను చవిచూస్తే కెరీర్ పరంగా డౌన్ ఫాల్ మొదలు అయినట్లే అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.2009లో మోడలింగ్‌తో కెరీర్‌ను ఆరంభించిన ఈ అమ్మడు సుజోష్ ఘోష్ యొక్క ఫాంటసీ సినిమా అలాడిన్ కోసం ఆడిషన్స్‌కి వెళ్లింది. అక్కడ మొదలైన జాక్వెలిన్ ఫెర్నాండెజ్ సినీ ప్రస్థానం కంటిన్యూ అవుతూ వచ్చింది. దాదాపు దశాబ్ద కాలం పాటు వరుస సినిమాలు చేస్తూ వచ్చిన ఈ అమ్మడు ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. పలు అవార్డులను రివార్డులను అందుకుంది. అంతే కాకుండా ఆ సమయంలోనే ఎన్నో షోల్లోనూ జాక్వెలిన్ కనిపించి మెప్పించింది. ఈమె నటించిన బాలీవుడ్ కిక్ 2014లో ప్రేక్షకుల ముందుకు వచ్చి అత్యధిక వసూళ్లు రాబట్టింది.హౌస్ ఫుల్ 3తో 2016లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈమె ఆ తర్వాత కూడా పలు సినిమాలతో సక్సెస్‌లను సొంతం చేసుకుంది. అయితే గత నాలుగు అయిదు సంవత్సరాలుగా ఈమె కెరీర్‌లో సాలిడ్ సక్సెస్ పడలేదు. ఐటెం సాంగ్స్ చేసినా పెద్దగా ప్రతిఫలం దక్కలేదు. దాంతో ఈ అమ్మడికి సినిమాల్లో ఆఫర్లు తగ్గాయి. ముందు ముందు ఈమెకు ఐటెం సాంగ్స్‌లోనూ ఆఫర్లు వచ్చే పరిస్థితి లేదు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మళ్లీ బుల్లి తెరపై ఈమె తన ప్రస్థానం మొదలు పెట్టాల్సి ఉంటుందేమో అని కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ ఏడాదిలో కనీసం ఒక్కటి లేదా రెండు సినిమాల్లో అయినా హీరోయిన్‌గా నటించి హిట్ కొడితేనే జాక్వెలిన్ కెరీర్ కొనసాగే అవకాశాలు ఉన్నాయి. లేదంటే కెరీర్ ఖతం అయినట్లే అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## అనుష్క ఘాటి వాటి సరసన నిలుస్తుందా..?



స్వీటీ అనుష్క సినిమాల వేగం తగ్గించి ఆమె ఫ్యాన్స్ ని ఇబ్బంది పెడుతుంది. స్టార్ హీరోలకు ఈక్వల్ రేంజ్ పాపులారిటీ క్రేజ్ తెచ్చుకున్న అనుష్క ఫిమేల్ సెంట్రిక్ సినిమాలతో అదరగొట్టేసింది. ఆమె చేసిన అరుంధతి, భాగమతి, రుద్రమదేవి సినిమాలు ఇప్పటికీ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తాయి. ఐతే తన లుక్ విషయంలో ఇబ్బంది పడుతూ మూడు నాలుగేళ్లుగా సినిమాలకు దూరంగా ఉన్న అనుష్క మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టితో మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చింది.ఆ సినిమా తర్వాత మళ్లీ గ్యాప్ తీసుకుంటుందని అనుకోగా క్రిష్ చెప్పిన కథ నచ్చి సినిమా ఫిక్స్ చేసుకుంది. క్రిష్ డైరెక్షన్ లో స్వీటీ అనుష్క చేస్తున్న ఘాటి సినిమా సెట్స్ మీద ఉంది. ఏప్రిల్ రెండో వారం లో ఈ సినిమా రిలీజ్ లాక్ చేశారు. ఈ సినిమాను యువి క్రియేషన్స్ నిర్మిస్తున్నారు. ఘాటి సినిమా గ్లింప్స్ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేసింది. ఈ సినిమా అనుష్క సూపర్ హిట్ సినిమాలు అరుంధతి, భాగమతి రేంజ్ లో ఉంటుందా అనే రేంజ్ అంచనాలు పెరిగాయి.అనుష్క సినిమా ఆశించిన స్థాయిలో ఉంటే మాత్రం కచ్చితంగా సినిమా నెక్ట్ లెవెల్ అనిపించేస్తుంది. స్వీటీ ఫ్యాన్స్ ఆమె సినిమా కోసం ఎంతో ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఐతే అనుష్క ఈ గ్యాప్ ని కవర్ చేసేలా సూపర్ హిట్ కొట్టేలా ఉంది. క్రిష్ కూడా తన కమ్ బ్యాక్ కోసం ఎదురుచూస్తున్నాడు. అందుకే ఘాటి మీద ఫుల్ ఫోకస్ పెట్టాడు. అనుష్క కేవలం ఇలాంటి సినిమాలే చేస్తుందా రెగ్యులర్ సినిమాలు చేయదా అంటే చేస్తుందేమో కానీ ఆమెకు నచ్చిన సినిమాలు కుదరాలి కదా అని చెబుతున్నారు.మళ్లీ అనుష్క కమర్షియల్ సినిమాలు, స్టార్స్ తో జత కడితే చూడాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. ఘాటి రిజల్ట్ ని బట్టి అనుష్క నెక్ట్ ప్లానింగ్ ఉంటుందని చెప్పొచ్చు. అనుష్క ఘాటి సినిమాను కేవలం తెలుగులోనే కాదు పాన్ ఇండియా వైడ్ గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా సక్సెస్ అందుకుంటే మాత్రం అనుష్క ఇక వరుస సినిమాలు చేసే అవకాశం ఉంటుందని చెప్పొచ్చు. మరి ఘాటి అనుష్క ఫ్యాన్స్ ఆశలను నెరవేరుస్తుందా లేదా అన్నది సినిమా వచ్చాక తెలుస్తుంది. స్టార్ సినిమాల కన్నా అనుష్క ఇలా లేడీ ఓరియెంటెడ్ సినిమాలకే ఆసక్తి చూపిస్తున్నట్టు తెలుస్తుంది.

## బాలీవుడ్‌లో శ్రీలీలకి అంత తక్కువా..?

టాలీవుడ్‌లో మోస్ట్ బిజీ హీరోయిన్‌గా సినిమాలు చేస్తున్న శ్రీలీల ఇటీవలే కోలీవుడ్ సినిమాల్లోనూ అవకాశాలు దక్కించుకుంది. ఈమధ్య కాలంలో శ్రీలీల జోరు మామూలుగా లేదు. ఈ అమ్మడు చేసిన సినిమాల్లో ఎక్కువ శాతం సక్సెస్ రేటు ఉండటంతో లక్కీ బ్యూటీ అనే పేరును సొంతం చేసుకుంది. అల్లు అర్జున్‌తో కలిసి పుష్ప 2 లో వేసిన కిస్సిక్ డాన్స్‌తో ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ఆకట్టుకునే అందంతో పాటు మంచి డాన్సర్‌గా ఈ అమ్మడికి మంచి గుర్తింపు దక్కడంతో మరిన్ని సినిమాల్లో ఆఫర్లు వస్తున్నాయి. అన్ని భాషల సినిమా ఇండస్ట్రీలో ఈ అమ్మడు చేస్తున్న సినిమాల సంఖ్య చాలా ఉన్నాయి. తాజాగా బాలీవుడ్‌లోనూ ఈ అమ్మడు అడుగు పెట్టేందుకు రెడీ అయింది.బాలీవుడ్ యంగ్ హీరో కార్తీక్ ఆర్యన్ హీరోగా రూపొందబోతున్న ఒక సినిమాలో శ్రీలీలను ఎంపిక చేశారనే వార్తలు వస్తున్నాయి. మొదట ఆ పాత్రకు యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రిని ఎంపిక చేశారు. కానీ ఆ పాత్రలో త్రిప్తి కంటే శ్రీలీల అయితే బాగుంటుంది అనే ఉద్దేశంతో మేకర్స్ ఈ నిర్ణయానికి వచ్చారు అంటూ హిందీ సినీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. టాలీవుడ్‌లో వరుసగా సినిమాలు చేస్తున్న ఎంతో మంది హీరోయిన్స్ బాలీవుడ్‌లో ఒక్క అవకాశం అంటూ ఎదురు చూస్తూ ఉంటారు. అలాంటిది శ్రీలీల వెయిట్ చేయకుండానే బాలీవుడ్‌లో నటించే అవకాశం దక్కింది. ముందు ముందు బాలీవుడ్‌లో ఈ అమ్మడు ఫుల్ బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి.శ్రీలీల బాలీవుడ్‌లో మొదటి సారి నటించబోతున్న నేపథ్యంలో ఆమె పారితోషికం గురించి ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. పుష్ప 2 సినిమాలో కిస్సిక్ సాంగ్‌ను చేసేందుకు గాను శ్రీలీల ఏకంగా రూ.2 కోట్ల పారితోషికం తీసుకుంది. అలాంటిది బాలీవుడ్‌లో సినిమాకు రూ.4 కోట్ల పారితోషికం అందుకుంటూ ఉంటుందని అంతా భావిస్తున్నారు. కానీ విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం శ్రీలీల తన మొదటి హిందీ సినిమాకు గాను కేవలం రూ.1.75 కోట్లను మాత్రమే పారితోషికంగా అందుకుంటుందట. మొదటి హిందీ సినిమా కావడంతో ఈ అమ్మడికి పారితోషికం తక్కువ ఇస్తున్నారని టాక్ వినిపిస్తుంది.ప్రస్తుతం టాలీవుడ్‌లో రెండు కోట్లకు తగ్గకుండా పారితోషికం తీసుకుంటూ సినిమాలు చేస్తున్న శ్రీలీల బాలీవుడ్‌లో మాత్రం ఎందుకు తక్కువకు సినిమాలు చేసేందుకు ఒప్పుకుంటుంది అంటూ కొందరు ఆమె ఫ్యాన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కార్తీక్ ఆర్యన్‌తో చేస్తున్న సినిమా హిట్ కొడితే వెంటనే శ్రీలీల తన పారితోషికంను డబుల్ చేసే అవకాశాలు ఉన్నాయని, ఆ ఉద్దేశంతోనే శ్రీలీల ఈ నిర్ణయం తీసుకుంది అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు కామెంట్స్ చేస్తున్నారు. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న సినిమాలతో టాప్ హీరోయిన్‌గా టాలీవుడ్‌లో నిలిచిన శ్రీలీల త్వరలో కోలీవుడ్, బాలీవుడ్‌లోనూ సక్సెస్‌లతో తన సత్తా చాటేనా చూడాలి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM